ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 13-09- 2026 | సంపుటి: 17, సంచిక: 162, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

బెదిరింపులతో నిజాన్ని ఆపగలరా?

- అధికారం ఉందని ప్రశ్నించే గొంతును అణచగలరా?
- వార్త నచ్చకపోతే వివరణ ఇవ్వాలి.. బెదిరింపులు పరిష్కారం కాదు
- ప్రజల తరఫున ప్రశ్నించే మీడియాపై ఒత్తిళ్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉంది. ఆ ప్రశ్నలకు వేదికగా నిలిచేది మీడియా. ప్రజల కష్టాలను, ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవకతవకలను, అధికారుల నిర్లక్ష్యాన్ని వెలుగులోకి తీసుకురావడం పాత్రికేయుల ప్రధాన బాధ్యత. ఈ బాధ్యతను నిర్వర్తిస్తున్న ఓ రిపోర్టర్‌కు అధికారి ఫోన్ చేసి బెదిరించారన్న ఆరోపణలు రావడం ఆందోళన కలిగించే పరిణామం.

అంబర్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో దళారుల దందాపై వార్త ప్రచురించిన నేపథ్యంలో స్థానిక ప్రజాకలం రిపోర్టర్ వసీమ్‌కు తహసీల్దార్ నుంచి బెదిరింపులు వచ్చాయి. కానీ ఇక్కడ ప్రధానంగా ప్రశ్నించాల్సింది ఒక్కటే–వార్త నచ్చకపోతే విలేకరిని బెదిరించడమే అధికారుల సమాధానమా?

వార్త తప్పయితే ఖండించండి

మీడియా ప్రచురించిన ప్రతి వార్త అధికారులకు నచ్చాల్సిన అవసరం లేదు. వార్తలో వాస్తవాలు తప్పుగా ఉన్నాయని భావిస్తే సంబంధిత అధికారి వివరణ ఇవ్వవచ్చు.

తరువాయి 2వ పేజీలో...

బెదిరింపులతో కలం ఆగదు.
ఒత్తిళ్లతో నిజం మారదు.
అధికారంతో ప్రజాస్వామ్యాన్ని జయించలేరు.
ప్రజల పక్షాన నిలిచే
కలానికి భయం ఉండకూడదు.
అదే ప్రజాస్వామ్యానికి అసలైన బలం.
-కలకొండ రామకృష్ణ

రాజీనామా చేయాల్సింది ఎవరు?

రూపాయి జీతం తీసుకొని పేదలకోసం పనిచేస్తున్న నేను రాజీనామా చేయలా?
రూ. 21 కోట్లు తీసుకొని అసెంబ్లీకి రాకుండా ఫార్మ్ హౌస్ లో ఉన్న కే.సీ.ఆర్. రాజీనామా చేయలా?
అధికారంలో ఉంటే అవినీతి.. ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్ రాజకీయాలా?
'పొంగులేటి.. పొంగు' అంటూ ఎందుకు భయపడుతున్నారు?
మాజీ మంత్రి హరీష్ రావు ను ప్రశ్నించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజాకలం) :

22ఏ భూముల అంశాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయ ఆరోపణలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటే.. అసత్య ప్రచారాలతో ప్రభుత్వాన్ని, తనను లక్ష్యంగా చేసుకోవడం ఎందుకని ప్రశ్నించారు. "చీము, నెత్తురు, సిగ్గు, శరం ఉంటే రాజీనామా చేయాలని నన్ను అడుగుతున్నారు. మరి ప్రజాధనంతో ఇన్నేళ్లు అధికారాన్ని అనుభవించి.. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన వారు రాజీనామా చేయాల్సింది కాదా?" అని మంత్రి నిలదీశారు. తాను ప్రతి నెల ఒక్క రూపాయి జీతం మాత్రమే తీసుకుంటూ, పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నానని తెలిపారు. "ప్రజల కోసం పని చేస్తున్న నన్ను రాజీనామా చేయమంటారా?" అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి 21 కోట్ల రూపాయలు పొంది అసెంబ్లీకి ప్రజలకు మొఖం చాటేసిన కే.సీ.ఆర్. రాజీనామా చేయాలా? అని హరీష్ రావును ప్రశించారు.

తరువాయి 2వ పేజీలో...

2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే

తెలంగాణ లక్ష్యం

మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజాకలం) :

హైదరాబాద్ నగరంలో రాబోయే 20 నుంచి 30 ఏళ్ల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకృత నగర పాలనను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకోసమే ప్రత్యేకంగా 'క్యూర్ యాక్ట్–2026' శాసనాన్ని రూపొందించినట్లు శాసనసభలో ఆయన వెల్లడించారు. నగర పరిపాలనను మరింత వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజా సమన్వయంతో ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తీర్చిదిద్దడమే ఈ కొత్త చట్టం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ విజన్‌లో భాగంగా 2034 నాటికి తెలంగాణను

తరువాయి 2వ పేజీలో...

సృష్టిలో తొలి పూజ గణపయ్యకు..

"సృష్టి"కి ఎందుకు దిష్టి..!?

మట్టి ప్రతిమలను ప్రతిష్టించి.. పర్యావరణ హితంకు పాటు పాడుదాం..!

డీజే చప్పులు, హంగుహార్భాటాలు అసలే వద్దు..!
పంచభూతాల పరమార్థం పర్యావరణహితంతోనే సాధ్యం...!

ప్రజా కలం ప్రత్యేకం..

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 12:

జై జై గణేశా జై కొడతా గణేశా జయము లివ్వు బుజ్జ గణేశా... అంటూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా మనం ఎలా పూజలు నిర్వహించుకుంటామో అలాగే పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు సహజసిద్ధమైన సంపదను నాశనం కాకుండా చూసుకోవడం కూడా మన బాధ్యత.! ప్రకృతితో మమేకమైన మన పండుగలకు ప్రజలు అత్యధికంగా ఆరాధిస్తుంటారు. ప్రకృతిలో తొలి పూజ అందుకునే గణపయ్యకు గణ హారతులు ఇచ్చి జేజేలు పలుకుదాం.. కానీ జీవజలరాశులకు జీవనాధారమైన ప్రకృతికి కీడు తల పెట్టమని ఏ దేవుడు చెప్పలేదు.! హానికరమైన రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలను మండపాల్లో ప్రతిష్టించడం ద్వారా నెగెటివిటీ వ్యాప్తి చెంది భక్తులు కోరుకున్న కోరికలు కూడా నెరవేరవని పలువురు పర్యావరణ హితులు

అభిప్రాయపడుతున్నారు.! నేల తల్లి నుంచి సహజ సిద్ధంగా తయారు చేసిన మట్టి గణనాథులను ప్రతిష్టించి

తరువాయి 2వ పేజీలో...

రేవంత్ రెడ్డి అవినీతి సామ్రాట్

బ్లాక్ మెయిలర్ల సంఘం అధ్యక్షుడు సీఎం

తనకు కమీషన్లు ఎందుకంటూ అసెంబ్లీలో కమల్ హాసన్ లెక్క ఏకపాత్రాభినయం చేస్తున్నడు
గుంపు మేస్త్రీ– గుంటనక్క మధ్య కుమ్మక్కు లేకుంటే నేను ఆధారాలు ఇస్తా..
సిద్దిపేటలో వంద ఎకరాల భూ బదలాయింపుపై చర్యలు తీసుకోండి
సీఎం పాపాల చిట్టా బయటపెట్టేందుకు ఈనెల 20 న కొడంగల్ వస్తున్నాం
తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజాకలం) :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి సామ్రాట్.. బ్లాక్ మెయిలర్ల సంఘం అధ్యక్షుడు అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. సీఎం కుటుంబ సభ్యులు, మిత్రమండలి, అవినీతిలో రాటుదేలిన

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్

అప్పుల ఒత్తిడితో బీఆర్ఎస్ నేత మృతి 3

చెన్నారంలో పేదల ఇళ్ల పట్టాలపై రాజకీయ దోబూచులాట!

– ఎన్నికల హామీగా మారిన పేదల ఇళ్ల స్థలాలు..
– ఏళ్లు గడిచినా పరిష్కారం శూన్యం
– పట్టాలు పేదల పేరుతో...హామీలు ఎన్నికల పేరుతో...
– నిర్మాణాలు ప్రభుత్వ అవసరాల పేరుతో.. మరి పేదల ఇళ్లు ఎక్కడ?
– ఒకరు క్రీడా మైదానం.. మరొకరు మహిళా సమైక్య భవనం..
– సబ్‌స్టేషన్ ప్రతిపాదనతో మరో వివాదం
– పేదల స్థలాల సమస్యతో రాజకీయ పబ్బం గడుపుతున్నారన్న విమర్శలు
– ఎమ్మెల్యే హామీ – ఆచరణలో లేమి??

ప్రజా కలం ప్రత్యేకం..

వర్ధన్నపేట, సెప్టెంబర్ 12:– (ప్రజాకలం ప్రత్యేక కథనం)

పేదలకు సొంతింటి కల సాకారం చేయాల్సిన ఇళ్ల స్థలాల సమస్య.. రాజకీయ నాయకులకు మాత్రం ఎన్నికల అస్త్రంగా మారిందా? చెన్నారం గ్రామంలో ఏళ్ల తరబడి పరిష్కారం కాని ఇళ్ల పట్టాల వ్యవహారం ప్రస్తుతం ఇదే ప్రశ్నను లేవనెత్తుతోంది. పేదలకు స్థలాలు ఇస్తామని హామీలు.. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వాగ్దానాలు.. గెలిచిన తర్వాత అదే సమస్యను పక్కన పెట్టడం.. ఇలా ఏళ్లుగా రాజకీయ దోబూచులాట కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

తరువాయి 2వ పేజీలో...

బెదిరింపులతో నిజాన్ని ఆపగలరా?

మొదటి పేజీ తరువాయి...

ఆధారాలతో ఖండించవచ్చు. అవసరమైతే చట్టపరమైన మార్గాలను ఆశ్రయించవచ్చు.

కానీ ఫోన్ చేసి బెదిరించడం, ఒత్తిడి తీసుకురావడం, భయపెట్టే ప్రయత్నం చేయడం మాత్రం సమస్యకు పరిష్కారం కాదు. వార్తకు సమాధానం వార్తతో ఇవ్వాలి.. బెదిరింపుతో కాదు.

దళారుల వ్యవస్థపై దృష్టి సారించాలి

ప్రభుత్వ కార్యాలయం ప్రజలకు సేవ చేయడానికి ఉంటుంది. అక్కడికి వచ్చే సామాన్యుడికి తన పని తానే చేసుకునే పరిస్థితి ఉండాలి. ప్రతి చిన్న పనికీ మధ్యవర్తుల కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడితే అది వ్యవస్థ వైఫల్యానికి సంకేతం.

తహసీల్దార్ కార్యాలయంలో దళారుల దందా సాగుతోందన్న ఆరోపణలు వస్తే వాటిపై అధికారులు దృష్టి సారించాలి. ఎవరు? ఎందుకు? ఏ పనులకు మధ్యవర్తిత్వం చేస్తున్నారు? ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారా? అధికారుల ప్రమేయం ఉందా? వంటి ప్రశ్నలకు సమాధానాలు వెతకాలి.

వార్త రాసిన విలేకరిని ప్రశ్నించే ముందు.. వార్తకు కారణమైన సమస్యను అధికారులు ప్రశ్నించుకోవాలి.

అధికారం శాశ్వతం కాదు

అధికార పదవి అనేది ప్రజలకు సేవ చేయడానికి లభించిన బాధ్యత. అది ప్రశ్నలకు అతీతమైన హోదా కాదు. నేడు ఒక అధికారి ఒక కుర్చీలో ఉంటారు. రేపు మరొకరు ఉంటారు. కానీ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలు మాత్రం కొనసాగుతూనే ఉంటారు.

అందుకే అధికారంలో ఉన్నవారు విమర్శలను సహనంతో స్వీకరించాలి. తమ పనితీరుపై ప్రశ్నలు వస్తే వాటికి సమాధానం చెప్పాలి. అధికారం చేతిలో ఉందని మీడియా గొంతును నొక్కాలనుకోవడం అహంకారానికి నిదర్శనం అవుతుంది.

ఒక్క విలేకరి సమస్య కాదు.. ఇది వ్యవస్థ సమస్య

ఒక రిపోర్టర్‌ను బెదిరించారన్న ఆరోపణను కేవలం వ్యక్తిగత వివాదంగా చూడకూడదు. ఒక విలేకరి భయపడితే, రేపు మరొకరు ప్రశ్నించడానికి వెనుకాడవచ్చు. ఆ తర్వాత ప్రభుత్వ కార్యాలయంలో ఏం జరుగుతున్నా బయటకు చెప్పేవారు లేకుండా పోతారు.

అది చివరకు నష్టపోయేది ప్రజలే.

మీడియా స్వేచ్ఛను కాపాడటం అంటే విలేకరిని మాత్రమే కాపాడటం కాదు.. ప్రజల ప్రశ్నించే హక్కును కాపాడటం.

ఉన్నతాధికారులు స్పందించాలి

ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. రిపోర్టర్ చేసిన బెదిరింపు ఆరోపణలు వాస్తవమైతే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ప్రచురితమైన వార్తలోని ఆరోపణలపైనా సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలి.

ఇది ఎవరి వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత ఉందా? ప్రజలకు స్వేచ్ఛగా సేవలు అందుతున్నాయా? మీడియా ప్రశ్నలకు అధికారులు జవాబుదారీగా ఉన్నారా? అన్నది తేలాల్సిన విషయం.

నిజాన్ని బెదిరింపులతో ఆపలేరు

పత్రికా స్వేచ్ఛకు హద్దులు ఉన్నాయి. అదే విధంగా అధికార దుర్వినియోగానికీ హద్దులు ఉన్నాయి. పాత్రికేయులు కూడా ఆధారాలతో, బాధ్యతాయుతంగా వార్తలు రాయాలి. అధికారులు కూడా అంతే బాధ్యతతో స్పందించాలి.

నిజం రాసినందుకు బెదిరింపులు వస్తే.. ఆ నిజం విలువ మరింత పెరుగుతుంది.

ప్రశ్నించే కలాన్ని ఆపాలని చూసే ప్రతి ప్రయత్నం ప్రజాస్వామ్యానికి హెచ్చరికే. అధికారుల కుర్చీలు మారవచ్చు.. ప్రభుత్వాలు మారవచ్చు.. కానీ ప్రజల తరఫున ప్రశ్నించే మీడియా గొంతు మాత్రం ఆగకూడదు.

సృష్టిలో తొలి పూజ గణపయ్యకు..

"సృష్టి"కి ఎందుకు దిష్టి..!?

మొదటి పేజీ తరువాయి...

పాజిటివిటిని పెంచుకొని దేవుడి కృపకు పాత్రులు కావడానికి అత్యుత్తమమైన మార్గమని సూచిస్తున్నారు.!

పోటా పోటీగా గణపయ్యల మండపాలు..!

వినాయక చవితి వచ్చిందంటే ముఖ్యంగా యువకులు, విద్యార్థులు, చిన్నారుల్లో ఎక్కడలేని సంతోషం నూతన ఉత్సాహం రేకెత్తిస్తుంది.! ఊరువాడ పల్లె పట్టణం ఉన్న తేడా లేకుండా వీధి వీధికో ఘనపయమండపం ప్రతిష్టించి పోటాపోటీగా పూజలు నిర్వహిస్తుంటారు. వినాయకుని మండపాలు అందంగా అలంకరించి భక్తి భావాన్ని చాటుకుంటున్నారు. ప్రకృతితో ఒడిలో పెన వేసుకున్న ఈ పండుగను పర్యావరణహితంగా జరుపుకుంటే బాగుంటుందని పర్యావరణ ప్రేమికులు తెలియజేస్తున్నారు. వివిధ రకాల రసాయనాలతో వినాయకుని ప్రతిష్టిస్తే అనేక అనర్థాలు చోటు చేసుకోవడమే కాకుండా మనం వినిపించే విజ్ఞులను కూడా ఘనపయ్య నెరవేర్చరని, సమాజానికి, పర్యావరణముకు ఎంత హాని కలిగిస్తాయని పెద్దలు హెచ్చరిస్తున్నారు.!

భక్తితో కొలుద్దాం.. భగవంతుని అనుగ్రహం పొందుదాం...! వినాయకుని ప్రతిష్టించిన మండపాల్లో భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహిస్తే తగిన ఫలితాలు ఉంటాయని పండితులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా సహజసిద్ధమైన దేవుని కృపకు పాత్రలవుతారని పేర్కొంటున్నారు. ఇతర ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించకుండా భక్తి భావాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో పూజలు నిర్వహిస్తే ఎంతో మేలు జరుగుతుందని సూచిస్తున్నారు. భక్తి భయంతో కాకుండా ఆధ్యాత్మిక చింతనతో సమాజహితం కోసం ప్రకృతి స్థిరత్వం కోసం పూజించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు.

డిజె సౌండ్ లు వద్దు.. శబ్ద కాలుష్యంతో సమస్యలు మెండు..!

పండుగకు పబ్బాలకు చీటికిమాటికి డీజే చప్పులకు అలవాటు పడిన మనం ప్రస్తుత పరిస్థితుల్లో డీజే లాంటి హంగు హర్భోటాలకు పోకపోవడమే ఎంతో ఉత్తమమని పలువురు వైద్యులు హెచ్చరిస్తున్నారు. శబ్ద కాలుష్యం ద్వారా అనేక అన్నార్థాలు చోటుచేసుకుంటాయని, ముఖ్యంగా పెద్దలకు రోగులకు, చిన్న పిల్లల ఆరోగ్యానికి ఎంతో హాని కలిగిస్తాయని హెచ్చరిస్తున్నారు. ఒకప్పుడు వినాయక చవితి పండుగల సందర్భంగా ఏర్పాటు చేసే భక్తి గీతాలు.. భజన పోటీలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలిగిస్తుండేవని.. రానురాను పరిస్థితులు తలకిందులుగా మారుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సాత్వికమైన పూజలతో.. ప్రశాంతమైన వాతావరణంలో ప్రకృతికి దగ్గరైన పండుగలను ఆదర్శవంతంగా జరుపుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని సూచిస్తున్నారు.!

రాజీనామా చేయాల్సింది ఎవరు?

మొదటి పేజీ తరువాయి...

అధికారంలో ఉంటే అవినీతి.. ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్?

"అధికారంలో ఉంటే అవినీతి.. ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్. ఇప్పుడు చేస్తున్నది కూడా అదే. మీ బ్లాక్‌మెయిల్‌కు, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రభుత్వం ఇది కాదు" అని స్పష్టం చేశారు.

'పొంగులేటి.. పొంగు' అంటూ ఎందుకు భయపడుతున్నారు?

తన పేరును పదేపదే ప్రస్తావిస్తూ 'పొంగులేటి.. పొంగు' అంటూ ప్రతిపక్ష నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై మంత్రి ఘాటుగా స్పందించారు.

"పొంగులేటి.. పొంగు అని ఎందుకు పదేపదే అంటున్నారు? ఎందుకు అంత భయం? శుభకార్యంలో పాలు పొంగితే శుభం. కానీ గోదావరి, కృష్ణా నదులు ఉగ్రరూపంలో పొంగితే ఆ పొంగులో మీరే కాదు.. మీ పార్టీ కూడా నామరూపాలు లేకుండా పోతుంది" అని వ్యాఖ్యానించారు.

కే.సీ.ఆర్. క్రింద పోర్లడినా మరోసారి ముఖ్యమంత్రి కాలేరని ఆనాడు ఖమ్మం సభలో నేను చెప్పినట్లుగానే వచ్చే ఎన్నికల్లో కూడా ఈ సభలో కుర్చేనిది కూడా ఇందిరమ్మ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

కేశవరెడ్డి మృతి దురదృష్టకరం

రాష్ట్ర ఇండస్ట్రియల్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, పిడమర్తి రవి

తల్లాడ సెప్టెంబర్ 12(ప్రజా కలం న్యూస్):

అందరితో సౌమ్యుడుగా ఉంటూ కేశవరెడ్డి అకాల మృతి చెందడం దురదృష్టకరమని రాష్ట్ర ఇండస్ట్రియల్ చైర్మన్ మువ్వా విజయబాబు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. శనివారం కేశవరెడ్డి దశదిన కార్యక్రమానికి వారు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడు ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయంగా పలకరించే కేశవరెడ్డి మరణం తీరని లోటన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, స్థానిక పెద్దలు తదితరులు ఉన్నారు.

2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే

తెలంగాణ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చాటిచెప్పారు. చార్మినార్ నుంచి హైటెక్ సిటీ వరకు, మూసీ తీరం నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు ప్రపంచ స్థాయి మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్ ఎదిగిందని మంత్రి కొనియాడారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు ప్రధాన కేంద్రంగా మారినహైదరాబాద్...రాష్ట్రఆర్థిక రంగానికి ప్రధాన గ్రోత్ ఇంజన్ అని గుర్తుచేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్‌డీపీ 10.7 శాతం వృద్ధితో రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని... ఇందులో క్యూర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలే సింహభాగం భాగస్వామ్యం వహిస్తున్నాయని ఆర్థిక గణాంకాలతో వివరించారు. ప్రస్తుతం నగరం ఔటర్ రింగ్ రోడ్డు వరకు వేగంగా విస్తరించిన నేపథ్యంలో మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఓఆర్ఆర్ పరిధికి ప్రత్యేక కార్యనిర్వాహక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, ప్రజా రవాణా, ట్రాఫిక్ నివారణ, చెత్త నిర్వహణ, వరదల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక శాఖలను ఒకే గొడుగు కిందకు తెచ్చి నగరపాలనను అంతర్జాతీయ ప్రమాణాలకు చేర్చడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు

కాంప్రిహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ సిద్ధం

హైదరాబాద్ నగర అభివృద్ధిపై తమకు ప్లాన్స్ ఉన్నాయని.. బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా సిటీని తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమల, సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. తెలంగాణ శాసనసభలో కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో రవాణా వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు కాంప్రిహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. హైదరాబాద్ శరవేగంగా విస్తరిస్తున్న క్రమంలో రాబోయే 30 ఏళ్ల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరింత సమర్థవంతంగా పాలన అందించడానికే ఈ క్యూర్ చట్టాన్ని తీసుకువచ్చినట్లు వివరించారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు, మూసీ నది పునరుజ్జీవనం తొలిదశ పనులకు రూ.7,345.12 కోట్లతో ముందస్తు అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్ నగరానికి తరలించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. హైదరాబాద్‌లో మొక్కలు నాటాలని, చెట్లు పెంచి కాలుష్యాన్ని తగ్గించాలన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆక్షిజన్ అందాలంటే హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దాలని చర్యలు చేపడతామన్నారు. పాలనా సౌలభ్యం కోసం జీహెచ్ఎంసీ (ఉ ఊఓఅ)ని మూడు కార్పొరేషన్లుగా విభజించామని, విభాగాలు సమన్వయంతో పనిచేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉన్నత స్థాయి పాలకమండలిని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నగరంలో శుద్ధి చేసిన మురుగునీటిని చెట్ల పెంపకానికి, కాలుష్య నివారణకు వినియోగిస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ ద్వారా 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లడమే తమ ధ్యేయమని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరాలతో పోటీ పడేలా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణ ప్రజా విశ్వాసం నిబంధనల సవరణ చట్టం' బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపింది. వ్యాపార రంగానికి మరింత ఊతమిచ్చేలా, చిన్నపాటి సాంకేతికపరమైన 400 రకాల నేరాలను నేరపూరిత పరిధి నుంచి తొలగించేందుకు ఈ బిల్లును ప్రవేశపెట్టినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మరింత సులభతరం అవుతుందని, అనవసర కోర్టు కేసులతో ఇబ్బందులు పడుతున్న చిన్న వ్యాపారులకు ఎంతో ఊరట లభిస్తుందని చెప్పుకొచ్చారు. కొత్త చట్టాలపై త్వరలోనే జిల్లా కలెక్టర్లకు, వ్యాపార వర్గాలకు సమగ్ర అవగాహన కల్పిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

రేవంత్ రెడ్డి అవినీతి సామ్రాట్

మొదటి పేజీ తరువాయి...

మంత్రులతో కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. అలాంటి వ్యక్తి నిన్న అసెంబ్లీలో తనకు కమీషన్లు ఎందుకంటూ కమల్ హాసన్ లెవల్ లో ఏకపాత్రాభినయం చేస్తుంటే రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆర్టీఐ చట్టాన్ని దుర్వినియోగం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించిన చరిత్రను ప్రజలు మర్చిపోరని శనివారం ఆమె వీడియో సందేశాన్ని రిలీజ్ చేశారు. గుంపు మేస్త్రీ -గుంటనక్క కుమ్మక్కయారని కవిత ఆరోపించారు. సిద్దిపేటలో నిషేధిత జాబితాలో ఉన్న వంద ఎకరాల భూమిని హరీశ్ రావు తన తండ్రి, కుటుంబ సభ్యుల పేరు మీదకు బదలాయించాడని దానిపై చర్యలు తీసుకునే దమ్ము ముఖ్యమంత్రికి ఉందా అని సవాల్ విసిరారు. అటు ప్రజా సమస్యలను చర్చించాల్సిన అసెంబ్లీని అధికార, ప్రతిపక్షాల గొడవలకు వేదిక చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఓ బ్లాక్ మెయిలర్

రేవంత్ రెడ్డి అవినీతిలో మునిగిపోయిన సామ్రాట్ అని కవిత విమర్శించారు. అధికారంలోకి రాకముందు ఆర్టీఐ చట్టాన్ని ఉపయోగించుకోని రియల్టర్లను బెదిరిస్తే...ఇప్పుడు అధికారంలో ఉండి కుటుంబ సభ్యులు, మంత్రి మండలి మిత్రులతో కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో బ్లాక్ మెయిలర్ల సంఘం పెడితే దానికి రేవంత్ రెడ్డే అధ్యక్షుడవుతారన్నారు. అప్పట్లో తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు ఆంధ్రా వ్యక్తులతో కలిసి క్యాష్ తో డీల్ చేసి అడ్డంగా దొరికిందెవరు? అని కవిత ప్రశ్నించారు.

అధికారంలోకి రాకముందు నుంచే బ్లాక్ మెయిలింగ్ తో అడ్డంగా అక్రమాలకు పాల్పడిన చరిత్ర రేవంత్ ది అన్నారు. అలాంటి వ్యక్తికి అధికారం రావటంతో అవినీతిలో రాటుదేలిన మంత్రులతో కలిసి ఇప్పుడు రాచమార్గంలో అవినీతి సామ్రాజ్యం నిర్మిస్తున్నారన్నారు. అసెంబ్లీలో తనకు కమీషన్ల అవసరమేంటనీ రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి దోచుకునే మిత్రమండలిని, భయంకరమైన కుటుంబాన్ని, అవినీతిలో రాటుదేలిన మంత్రులను భగవంతుడు ఇచ్చాడని చెప్పారు. 22 ఏ ను పొంగులేటికి, ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ఇసుక ను సీతక్కకు రాసిచ్చి వారి ద్వారా కమీషన్లు పొందుతున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని కవిత విమర్శించారు. మూసీ నుంచి ఇసుక వరకు ప్రతి దాంట్లో అవినీతికి పాల్పడుతున్నారని కవిత మండిపడ్డారు. స్వాతిముత్యంలో కమల్ హాసన్ మాదిరిగా అసెంబ్లీలో ఏకపాత్రాభియనం చేస్తూ సుద్దపూసనని నటిస్తే ప్రజలు నమ్మరని అన్నారు.

గుంటనక్కతో గుంపు మేస్త్రీ కుమ్మక్కు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అవినీతి కోసం అటు బీఆర్ఎస్ తో, ఇటు బీజేపీ తో దోస్తానా చేస్తున్నాడని కవిత ఆరోపించారు. ముఖ్యంగా గుంటనక్కతో గుంపు మేస్త్రీ కుమ్మక్కయ్యాడని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా సిద్ధిపేటలో నిషేధిత జాబితాలో ఉన్న వంద ఎకరాల భూమిని హరీష్ రావు తన తండ్రి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాడని కవిత చెప్పారు. దీనికి సంబంధించిన అన్ని ఆధారాలను పంపిస్తానన్నారు. నిజంగా గుంటనక్కతో గుంపుమేస్త్రీ కుమ్మక్కు కాకపోతే చర్యలు తీసుకోవాలని కవిత సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి దుమ్ముంటే ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉంటేనే సభకు వస్తారా?అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ నాయకులు...కాంగ్రెస్ కన్నా ఎక్కువగా దోచుకున్నారని కవిత అన్నారు. ఆ పార్టీ నాయకులకు ప్రజల కోసం పోరాటం చేయాలన్న సోయి లేకుండా పోయిందని విమర్శించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి తన గొప్పులు చెప్పుకుంటూ సభను తన అడ్వర్ టైజ్ మెంట్ కోసం వాడుకుంటే బీఆర్ఎస్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను కౌంటర్ చేసే వాళ్లే సభలో లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలను సస్పెండ్ చేస్తే...కౌన్సిల్ లో ఎందుకు మాట్లాలేదని ప్రశ్నించారు. కౌన్సిల్ లో వాకౌట్ చేయాల్సిన అవసరమేమొచ్చిందని నిలదీశారు. ప్రజలు బీఆర్ఎస్ కు ఎందుకు ఓటు వేశారో అత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. అధికారంలో ఉంటేనేసభకు వస్తారా అంటూ బీఆర్ఎస్ ను ప్రశ్నించారు. అసెంబ్లీలో పరిణామాలు ఆవేదన కలిగించాయిఅసెంబ్లీలో ఇటీవల జరిగిన పరిణామాలు ఆవేదన కలిగించాయని కవిత అన్నారు. ప్రజా సమస్యలను చర్చించాల్సిన వేదికను అధికార, ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజా సమస్యలను వదిలి ఒకరినొకరు తిట్టుకోవటానికే అసెంబ్లీని వేదికగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పది నిమిషాలు అధికార, ప్రతిపక్షాలు కలిసి పనిచేస్తే లక్షలాది మంది ప్రజల సమస్యలు తీరుతాయన్నారు. కానీ ఆ సోయి మర్చి అధికార, ప్రతిపక్షాలు ప్రజాధనం దుర్వినియోగం చేశాయన్నారు. అటు బీజేపీ సభ్యులుసైతం ప్రజా సమస్యలు వదిలి కాంగ్రెస్ కు కొందరు, బీఆర్ఎస్ కు కొందరు బీఆర్ఎస్ కు మద్దతిచ్చారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కొడంగల్ వేదికగా రేవంత్ పాపాల చిట్టా బయటపెడతాంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి పాపాల చిట్టాను కొడంగల్ వేదికగా బయటపెడతామని కవిత అన్నారు. ఈ నెల 20 న కొడంగల్ లో పాంచజన్య సంకల్ప సభ నిర్వహిస్తున్నామన్నారు. అదే రోజు కొడంగల్ వేదికగానే ముఖ్యమంత్రి అవినీతిని ప్రజలు ముందు పెడతామని కవిత చెప్పారు.

చెన్నారంలో పేదల ఇళ్ల పట్టాలపై రాజకీయ దోబూచులాట!

మొదటి పేజీ తరువాయి...

సర్పంచ్‌ల నుంచి సర్పంచ్‌ల వరకు.. హామీ మాత్రం ఒక్కటే!

చెన్నారం గ్రామాన్ని పరిపాలించిన తొలి తరం సర్పంచ్‌లలో ఒకరైన అన్నమనేని దేవేందర్‌రావు, గోపాల్ రావు కాలం నుంచి నేటి సర్పంచ్ వరకు ఇళ్ల స్థలాల సమస్య ఎన్నికల హామీల్లో చోటు చేసుకుంటూనే ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ పేదల ఇళ్ల స్థలాల అంశాన్ని ముందుకు తెచ్చి ఓట్లు అడగడం.. ఎన్నికలు ముగిసిన తర్వాత సమస్యను పట్టించుకోకపోవడం పరిపాటిగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తరాలు మారుతున్నాయి.. సర్పంచ్‌లు మారుతున్నారు.. పాలకులు మారుతున్నారు.. కానీ పేదల ఇళ్ల స్థలాల సమస్య మాత్రం ఎందుకు మారడం లేదన్నదే అసలు ప్రశ్న.

ఓట్ల కోసం స్థలాలు.. గెలిచాక నిర్మాణాలా?

2023లో సర్వే నంబర్లు 179, 178, 173లో ఇల్లు లేని 200 మందికి పైగా ఎస్సీ, ఎస్టీ, ఇతర అణగారిన వర్గాల వారికి ఇళ్ల స్థలాల మంజూరైనట్లు లబ్ధిదారులు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో హుటాహుటిన ఓ వదిమంది లబ్ధిదారులకు పట్టాలు అందించారు. అయితే, ఆ స్థలాల విషయంలో సమస్య పరిష్కారం కాకుండానే ఒక దశలో క్రీడా మైదానం పేరుతో నిర్మాణం చేపట్టడం.. మరోవైపు మహిళా సమైక్య భవనం పేరుతో నిర్మాణాలు చేపట్టడం.. ఇప్పుడు అదే ప్రాంతంలో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం ప్రతిపాదన తెరపైకి రావడం పేదల హక్కులపై అనేక సందేహాలకు తావిస్తోంది. అసలు పేదలకు ఇళ్ల స్థలాలంటూ పట్టాలు ఇచ్చిన భూమి.. ఒక్కోసారి ఒక్కో ప్రభుత్వ అవసరానికి ఎలా మారుతోంది?

పేదల సమస్య.. రాజకీయ నాయకులకు పావులాటా??

ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాల్సిన నాయకులే దానిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎన్నికల ముందు పేదల పక్షాన నిలబడినట్లు చెప్పుకోవడం.. ఎన్నికల తర్వాత అదే పేదలను కార్యాలయాల చుట్టూ తిప్పడం తప్ప సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదని బాధితులు వాపోతున్నారు.

సమస్యను పరిష్కరించడానికి నాయకులు ముందుకు రాకపోయినా.. సమస్యను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడంలో మాత్రం ముందుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

క్రీడా మైదానం, మహిళా భవనం, సబ్‌స్టేషన్.. మరి పేదల ఇళ్ల సంగతేంటి???

ఒకే స్థలంపై వరుసగా వివిధ నిర్మాణాల ప్రతిపాదనలు రావడం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

పేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూమిలోనే క్రీడా మైదానం అవసరమా?

అదే భూమిలో మహిళా సమైక్య భవనం నిర్మించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?

ఇప్పుడు విద్యుత్ ఉపకేంద్రం కోసం కూడా అదే స్థలాన్ని ఎందుకు పరిశీలిస్తున్నారు?

అసలు ఈ భూమి స్వరూపం ఏమిటి? పట్టాలు మంజూరు చేసిన లబ్ధిదారుల హక్కుల పరిస్థితి ఏమిటి? ఏ శాఖకు, ఏ అవసరానికి ఈ భూమిని కేటాయించారు? అన్న విషయాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ఎమ్మెల్యే దృష్టికి వెళ్లినా.. పరిష్కారం ఎక్కడ???

తమ సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు దృష్టికి తీసుకెళ్లామని బాధితులు చెబుతున్నారు. సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని వారు కోరుతున్నారు. అయితే సమస్య రాజకీయంగా ఒకరి నుంచి మరొకరికి బదిలీ అవుతుండగా, పేదలకు మాత్రం ఇప్పటికీ స్థలం దక్కలేదన్నదే బాధితుల ఆవేదన.

ఇకనైనా అధికారులు తేల్చాలి!

ఇళ్ల పట్టాల వ్యవహారంపై రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

సంబంధిత సర్వే నంబర్ల భూమి స్వరూపం, పట్టాల చెల్లుబాటు, లబ్ధిదారుల హక్కులు, క్రీడా మైదానం--మహిళా సమైక్య భవనం నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, సబ్‌స్టేషన్ ప్రతిపాదన తదితర అంశాలపై అధికారికంగా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలా పేదల ఇళ్ల స్థలాల సమస్యను ఎన్నికల పావుగా మార్చి రాజకీయ పబ్బం గడిపే విధానానికి ఇకనైనా తెరపడాలని స్థానికులు కోరుతున్నారు.

పేదలకు ఇచ్చిన పట్టాలు కాగితాలపైనే మిగలాలా? లేక నిజంగానే వారి సొంతింటికి పునాదులు పడాలా? ఈ ప్రశ్నకు రాజకీయ నాయకులు కాదు.. అధికార యంత్రాంగం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది.

ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎంఆర్ఓ క్షేత్రస్థాయి పరిశీలన

– ప్రతి ఓటు కీలకమే.. నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజా కలం)

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. నూతన ఎంఆర్ఓ ముక్త్యార్ పాషా శనివారం బండలింగాపూర్, రాజేశ్వర్‌రావుపేట్‌తో పాటు పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా బూత్‌లలో ఓటర్ల వివరాల పరిశీలన ఏ విధంగా కొనసాగుతోంది, అవసరమైన పత్రాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా అనే అంశాలను ఆయన పరిశీలించారు. ఒక్కో బూత్‌ను తనిఖీ చేస్తూ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని ఎంఆర్ఓ ముక్త్యార్ పాషా సూచించారు. అవసరమైన పత్రాలు ఏవి, వాటిని ఎలా సమర్పించాలి, ప్రక్రియను ఎలా పూర్తి చేయాలి అనే విషయాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను నిబంధనల ప్రకారం పకడ్బందీగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక నవరాత్రుల కరపత్రం విడుదల

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాకలం):– ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న వినాయక నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన రోజువారీ కార్యక్రమాల కరపత్రాన్ని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు కార్యదర్శి చాడ చంద్రకుమార్, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఎలిమి రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, వాసవి దేవాలయ అధ్యక్షులు చాడ సురేశ్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

– మెట్ పల్లి డీఎస్పీ రాములు.

– వినాయక నవరాత్రోత్సవాలపై శాంతిభద్రతలపై అవగాహన

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాకలం):– గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని మెట్ పల్లి డీఎస్పీ రాములు సూచించారు. వినాయక చవితి నవరాత్రోత్సవాల నేపథ్యంలో మెట్‌పల్లి పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులతో సమన్వయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండపాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ, ఉత్సవాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ శాఖల సమన్వయం తదితర అంశాలపై అధికారులు నిర్వాహకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెట్‌పల్లి డీఎస్పీ ఎ. రాములు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఆర్డీవో, సీఐ, ఎస్ఐ, తహసీల్దార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు, మున్సిపల్, అగ్నిమాపక, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

నాపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవం

– కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నెల్లి రమేష్

బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 12, (ప్రజా కలం) ప్రతినిధి..
తన రాజకీయ జీవితానికి మచ్చ వచ్చేలా కొందరు కావాలని చేస్తున్న ఆరోపణలు అన్ని అవాస్తమని బెల్లంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నెల్లి రమేష్ శనివారం మీడియా ముఖంగా వివరాలు వెల్లడించారు. 2020 సంవత్సరంలో తనతో సన్నిహితంగా ఉన్న బూసి రాజు,తాపీ మేస్త్రి రమణతో తో వచ్చి బూసి రాజు కి సంబంధించిన ఇంటి నిర్మాణ ఒప్పంద పత్రం తన

సమక్షంలో రాయించుకున్నారు. 45 లక్షల రూపాయల వ్యయంతో ఇంటి నిర్మాణం ఒప్పందం జరిగింది.. ఇందులో భాగంగానే నిర్మాణం యొక్క చెల్లింపులు, వివిధ అవసరాలకు తనను బూసిరాజు, తాపీ మేస్త్రి రమణ సంప్రదించేవారు. నిర్మాణ దశలో బూసి రాజుకు మేస్త్రి రమణకు సయోధ్య లేక ఇంటి నిర్మాణ పనులు ఆగిపోయాయి. ఆ సమయంలో తనను పెద్దమనిషిగా పెట్టి ఆగిపోయిన ఇంటి నిర్మాణం పని,చెల్లింపులకు మళ్లీ ఒప్పందం రాసుకున్నారు. ఇంటి నిర్మాణం బ్యాంకు లోన్ కోసం నా సహాయ సహకారాలు తీసుకున్నారు.. నాకు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా గాని ఏలాంటి డబ్బులు ఇవ్వలేదని పేర్కొన్నారు. వారి అవసరానికి నేను సహాయం చేశాను తప్ప ఎవరిని మోసం చేయలేదన్నారు. 76 లక్షలు మోసం చేశాను అని చేసిన ఆరోపణలు ఏలాంటి నిజం లేదన్నారు. నన్ను రాజకీయంగా బలహీనపరచడానికి చేసే వ్యూహంలో భాగంగానే ఆరోపణలు చేస్తున్నారు తప్ప ఇందులో ఏలాంటి నిజం లేదని తెలిపారు. ఈ కుట్ర వెనుక ఎవరెవరు ఉన్నారు అందరీ లెక్కలు అతి త్వరలోనే చెబుతానని హెచ్చరించారు.

మత్తు పదార్థాలు,సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలి

యువత క్రీడలపై దృష్టి సారించాలి – సిఐడి రిటైర్డ్ అడిషనల్ ఎస్పి పులియాల రవికుమార్

బెల్లంపల్లి టౌన్ సెప్టెంబర్ 12 (ప్రజా కలం) ప్రతినిధి..

యువత మత్తు పదార్థాలకు,సెల్‌ఫోన్ వ్యసనానికి దూరంగా ఉంటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్ సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక సింగరేణి సంస్థ తిలక్ స్టేడియంలో జరిగిన 11వ బాలుర రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో యువతలో మత్తు పదార్థాల వినియోగం, సెల్‌ఫోన్లపై అధికంగా ఆధారపడటం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. గంటల తరబడి సెల్‌ఫోన్లకు పరిమిత మవడం వల్ల శారీరక శ్రమ తగ్గడంతో పాటు ఏకాగ్రత, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లడం వల్ల యువత భవిష్యత్తు నాశనం కావడమే కాకుండా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యువత తమ ఖాళీ సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం,క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వారి దైనందిన కార్యకలాపాలను గమనించాలి. యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు కుటుంబం,విద్యాసంస్థలు,పోలీస్ శాఖ,క్రీడా సంఘాలు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సెల్‌ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసుకుని క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుంటే యువత ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీల పరిశీలకులుగా తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనార్దన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ పరిశీలకులుగా జిల్లా డివైఎస్ఓ హనుమంతు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఇండియా ఉపాధ్యక్షులు శోభన్ బాబు,సాఫ్ట్ బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,ఉపాధ్యక్షులు బి వేణుగోపాల్,సంయుక్త కార్యదర్శి నాగిరెడ్డి జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి కిరణ్ కుమార్,ఆర్గనైజింగ్ కార్యదర్శి బి వెంకటేష్,పిఈటిలు కిన్నెర పద్మ,నిట్టూరి సంతోష్ కుమార్,యాదగిరి, సీనియర్ క్రీడాకారులు జిశాన్,సాజన్, వెంకటేష్,కమల్, డానియల్,అంజని ప్రసాద్,నిఖిల్, శ్రీకర్,ప్రభాస్,శ్రీహర్ష,బూర్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజీతో కేసులకు సత్వర పరిష్కారం

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

పెద్దపల్లి:సెప్టెంబర్ 12:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రాజీపడదగ్గ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు సమయం,శ్రమ,ధనం ఆదా అవుతాయని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల తెలిపారు. శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తి సునీత మాట్లాడారు. ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే లోక్ అదాలత్ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కుటుంబ వివాదాల్లో వట్టింపులకు పోకుండా స్నేహపూర్వకంగా రాజీ చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసులకు పైకోర్టులో అప్పీల్ అవకాశం ఉండదని,చెల్లించిన కోర్టు ఫీజులను సైతం తిరిగి చెల్లిస్తారని తెలిపారు. నేరుగా హాజరుకాలేని వారికి వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం అందుబాటులో ఉందన్నారు.

రూ.1.16 కోట్లకు పైగా పరిహారం

లోక్ అదాలత్‌లో 6 మోటార్ వాహన ప్రమాద కేసుల్లో రూ.33.50 లక్షలు, 21 చెక్‌బౌన్స్ కేసుల్లో రూ.64 లక్షలు,10 సివిల్,4 ప్రోనోటు కేసుల్లో రూ.19.15 లక్షలు బాధితులకు పరిహారంగా అందజేశారు. అలాగే 260 క్రిమినల్ కేసులు,1,704 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,3 బ్యాంక్ పీఎల్‌సీ

కేసులు పరిష్కరించినట్లు వెల్లడించారు. 13,519 ట్రాఫిక్ చలాన్ల ద్వారా ప్రభుత్వానికి రూ.55,31,805 ఆదాయం సమకూరిందని తెలిపారు. అనంతరం గాయత్రి విద్యానికేతన్ వారు అందజేసిన మట్టి గణేష్ ప్రతిమలను న్యాయమూర్తి సునీత కుంచాల చేతుల మీదుగా న్యాయవాదులు,పోలీసు సిబ్బంది, కక్షిదారులకు పంపిణీ చేశారు. లోక్ అదాలత్ విజయవంతానికి సహకరించిన పోలీసు,బ్యాంకింగ్,బీమా రంగాల ప్రతినిధులు, న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి కుచం సునిత,న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్,న్యాయమూర్తి భవాని,డీసీపీ రామ్ రెడ్డి,పోలీస్ అధికారులు,ప్రభుత్వ న్యాయవాదులు,న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

అప్పుల ఒత్తిడితో బీఆర్ఎస్ నేత మృతి

– పార్టీ కార్యక్రమాలు, గత రాజకీయ బాధ్యతలతో ఆర్థిక ఇబ్బందులు

– కుటుంబాన్ని ఆదుకోవాలని నాయకులకు విజ్ఞప్తి చేస్తూ లేఖ

– అంతిమయాత్రలో మాజీ మంత్రులు జీవన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి, సెప్టెంబరు 12 : (ప్రజాకలం ప్రతినిధి) అప్పుల ఒత్తిడి తాళలేక బీఆర్ఎస్ ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు, గుల్లకోట మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ వయస్సు (48) మృతి చెందారు. శనివారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. ఆర్ఎంపీ వైద్యుడిగా ప్రజలకు సేవలందించిన ఆయన.. రాజకీయాల్లోనూ చురుకైన పాత్ర పోషించారు. గుల్లకోటతో పాటు చెర్లపల్లి, జగదేవ్‌పేట గ్రామాల్లో వైద్య సేవలందించిన జగన్ రెండు పర్యాయాలు వార్డు సభ్యుడిగా పనిచేశారు. అనంతరం సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత తెలుగుదేశం పార్టీలో, ఆ తర్వాత బీఆర్ఎస్‌లో కొనసాగారు. బీఆర్ఎస్ ఎండపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా, అనంతరం మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు.

ఆర్థిక భారంతో.. రాజకీయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు పార్టీ పిలుపు మేరకు నిర్వహించే కార్యక్రమాలకు సొంతంగా ఖర్చు చేయాల్సి వచ్చిందని ఆయన రాసిన లేఖలో పేర్కొన్నట్లు తెలిసింది. గతంలో సర్పంచ్‌గా ఉన్న సమయంలో చేసిన అప్పులు, ఇంటి రుణాలు, వ్యక్తిగత రుణాల ఈఎంఐలు తదితరాలతో ఆర్థిక భారం పెరిగిందని అందులో వివరించినట్లు సమాచారం. వైద్య వృత్తిపై దృష్టి తగ్గి రాజకీయ కార్యక్రమాల్లో ఎక్కువ సమయం గడపాల్సి రావడంతో ఆదాయం కూడా తగ్గిందని పేర్కొన్నట్లు తెలిసింది. తన కుటుంబ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేసిన జగన్.. భార్య, ఇద్దరు చిన్నారులను ఆదుకోవాలని పార్టీ నాయకులు, మిత్రులు, బంధువులకు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సహా పలువురు నాయకుల పేర్లను ప్రస్తావిస్తూ కుటుంబానికి అండగా నిలవాలని కోరినట్లు తెలిసింది.

సందేశం చూసి వెళ్లేసరికి.. తన ఆవేదనను వ్యక్తం చేస్తూ జగన్ పంపిన సందేశం పలు గ్రూపుల్లో వైరల్ కావడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆయన ఇంటికి చేరుకున్నారు. అప్పటికే మృతి చెందినట్లు గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్‌గౌడ్ తెలిపారు. ఘటనతో గుల్లకోటలో విషాదం నెలకొంది.

ఘనంగా అంతిమయాత్ర

జగన్ అంతిమయాత్రలో మాజీ మంత్రులు తాటిపర్తి జీవన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ నాయకుడు మద్దుల గోపాల్‌రెడ్డి, ఎండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్‌యాదవ్, వెల్గటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బంధువులు, గ్రామస్థులు, మిత్రులు హాజరై నివాళులర్పించారు.

కుటుంబానికి అండగా నిలవాలి:

రాజకీయంగా, సామాజికంగా చురుకుగా ఉన్న జగన్ మృతితో ఆయన కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, రాజకీయ నాయకులు, పార్టీ పెద్దలు కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.

అప్పుల భారంతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

– భార్య పల్లవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ

ఎండపల్లి, సెప్టెంబర్ 12 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన సింహాచలం జగన్ తండ్రి సుదర్శన స్వామి వయస్సు

48 సంవత్సరాలు అను అతడు తన ఇంటి అవ సరాల నిమిత్తం చాలా మంది దగ్గర అప్పులు చేసినాడు అని దాంతో అప్పుల భారం తో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో స్లాబ్ కు గల పిల్లర్ కు నైలాన్ తాడుతో ఉరివేసుకొని మరణించినాడని మృతుని భార్య అయిన సింహాచలం పల్లవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదనంతరం శవ పంచ నామా నిర్వహించి, పోస్ట్–మార్టం అనంతరం అంత్యక్రియల నిమిత్తం, మృతదేహాన్ని తన బంధువులకు అప్పగించ నైనది కేసు దర్యాప్తు కొనసాగుతుందని వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

బీఆర్ఎస్ నేత మృతి పట్ల మద్దుల గోపాల్ రెడ్డి సంతాపం

– అంత్యక్రియలకు హాజరై కుటుంబ సభ్యుల పరామర్శ

ఎండపల్లి, సెప్టెంబర్ 12 : (ప్రజా కలం ప్రతినిధి) బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ మృతి చెందడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని, అప్పులు తీర్చలేని పరిస్థితుల్లో తీవ్ర మనస్తాపానికి గురై జగన్ ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మద్దుల గోపాల్ రెడ్డి ఈ రోజు నిర్వహించిన అంత్య క్రియలకు హాజరై, జగన్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖం లో తాను భాగస్వామినని తెలిపారు. జగన్ మృతి పార్టీ శ్రేణులకు, ఆయనను అభిమానించే వారికి తీరని లోటని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో ఫ్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్ర శేఖర్ యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సంఘ రమేష్ యాదవ్, గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేశం గౌడ్, జీ రెడ్డి మహేందర్ రెడ్డి, బెడ్డల ప్రవీణ్, పడిదం మొగిలి, గాజుల విజయ్, హంస సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

జీవించి ఉన్నప్పుడు సేవ చేసి మరణిస్తూ ఇద్దరికీ నేత్రదానం

ఎండపల్లి, సెప్టెంబర్ 12 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని గుల్లకోట గ్రామం లో ఆర్థిక ఇబ్బందుల తో శనివారం రోజున ఆత్మహత్య చేసుకున్న ఎండపల్లి మండల శాఖ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, గుల్లకోట మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ ఆర్ఎంపి వైద్యవృత్తినే నమ్ముకొని గ్రామం లో ప్రజలకు సేవ చేస్తూ తను మరణిస్తూ కూడా ఇద్దరికీ నేత్రదానం చేసి నిరూపించు కున్నాడని ఎండపల్లి గ్రామ సర్పంచ్ మారం సునీత––జలంధర్ రెడ్డి తెలిపారు. జీవించి ఉన్నప్పుడు గ్రామం లో ప్రజలకు వైద్య వృత్తి లో ఉంటూ సేవ చేస్తూ బీఆర్ఎస్ పార్టీలో కూడా పనిచేస్తూ మరణం తర్వాత ఇద్దరికీ నేత్రదానం చేస్తూ కూడా నలుగురికి ఉపయోగపడే వ్యక్తి సింహాచలం జగన్ అని మరొకసారి నిరూపించు కున్నారని. ఇట్టి నేత్రదానం కుటుంబ సభ్యుల అంగీ కారం తో ఎల్వీ ప్రసాద్ కంటి హసుపత్రికి పోరెన్సిక్ డాక్టర్ శ్రీనివాస్, టెక్నీ షియన్ బాలరాజు ఆధ్వర్యం లో కంటి దానం చేయడం జరిగిందని. ఎండపల్లి సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం

మల్లాపూర్, సెప్టెంబర్ 12 (ప్రజా కలం ప్రతినిధి): మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పోషక విలువలు కలిగిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించి, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త వకుల, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

ప్రజా కలం
ఆదివారం, సెప్టెంబర్ 13, 2026

వార్త రాస్తే బెదిరింపులా?

అధికార యంత్రాంగం ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత. కార్యాలయాల్లో జరుగుతున్న అక్రమాలు, దళారుల దందాలు, సామాన్యులకు ఎదురవుతున్న ఇబ్బందులపై ప్రశ్నించడం పాత్రికేయుల విధి. అలాంటి వార్తలు ప్రచురించినందుకు పాత్రికేయులను బెదిరించడం, ఒత్తిళ్లకు గురిచేయడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. అంబర్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో దళారుల దందాపై వార్త ప్రచురించిన నేపథ్యంలో స్థానిక రిపోర్టర్‌కు తహసీల్దార్ ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఆరోపణలు నిజమా? కాదా? అన్నది సంబంధిత ఉన్నతాధికారులు సమగ్రంగా విచారించి తేల్చాలి. అయితే ఒక విషయం మాత్రం స్పష్టం–వార్త నచ్చలేదని విలేకరిపై ఆగ్రహం వ్యక్తం చేయడం, బెదిరించడం పరిష్కారం కాదు. ప్రభుత్వ కార్యాలయంలో ఏదైనా అవకతవక జరుగుతుంటే దానిపై వార్త రావడం అధికారులకు హెచ్చరికగా భావించాలి. సమస్య ఉంటే దాన్ని సరిదిద్దుకోవాలి. వార్తలో వాస్తవాలు తప్పుగా ఉంటే అధికారికంగా ఖండన ఇవ్వాలి. ఆధారాలతో వాస్తవాలను ప్రజల ముందుంచాలి. అంతేకానీ విలేకరిపై వ్యక్తిగతంగా ఒత్తిడి తీసుకురావడం ద్వారా సమస్య పరిష్కారం కాదు.

మీడియా గొంతు నొక్కితే ప్రజల గొంతు ఎవరు వినిపిస్తారు?

పత్రికలు కేవలం వార్తలను ప్రచురించే సంస్థలు కావు. ప్రజలకు, పాలనకు మధ్య వారధిగా పనిచేస్తాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యుడికి ఎదురయ్యే ఇబ్బందులు, అధికారుల నిర్లక్ష్యం, అక్రమ వ్యవహారాలు వెలుగులోకి రావడానికి మీడియా ఒక ముఖ్యమైన వేదిక.ఒక విలేకరి రాసిన వార్తతో అధికారి అసంతృప్తికి గురైతే దానికి సమాధానం మరో వార్తతోనే ఇవ్వాలి. నిజానిజాలను ప్రజల ముందుంచాలి. బెదిరింపుల తో వార్తలను ఆపగలమనే భావన ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరం.

అధికారులకు బాధ్యత గుర్తుండాలి

ప్రభుత్వ ఉద్యోగి అంటే ప్రజల సేవకుడు. తహసీల్దార్ కార్యాలయం వంటి చోట్ల భూములు, ఆదాయ, ధ్రువీకరణ పత్రాలు, ఇతర ప్రభుత్వ సేవల కోసం ప్రతిరోజూ అనేకమంది ప్రజలు వస్తుంటారు. వారికి సేవలు సులభంగా అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. మధ్యవర్తుల ప్రమేయం ఉందన్న ఆరోపణలు వస్తే వాటిని కొట్టిపారేయడం కాకుండా విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాలి. మీడియా ద్వారా వెలుగులోకి వచ్చే అంశాలను కూడా అదే దృష్టితో పరిశీలించాలి. విమర్శను శత్రుత్వంగా కాకుండా, వ్యవస్థను మెరుగుపరిచే అవకాశంగా అధికారులు చూడాలి.

వాస్తవాలే తుది తీర్పు... అంబర్‌పేట్ ఘటనపై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. రిపోర్టర్ చేసిన బెదిరింపు ఆరోపణలు నిజమైతే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ప్రచురితమైన వార్తలోని ఆరోపణలపైనా వాస్తవాలను పరిశీలించాలి. ఏ పక్షానికీ అన్యాయం జరగకుండా నిజానిజాలను ప్రజల ముందుంచాలి.

పత్రికా స్వేచ్ఛ అంటే బాధ్యతలేని స్వేచ్ఛ కాదు. అధికారమంటే ప్రశ్నించరాని అధికారం అంతకన్నా కాదు. మీడియా తన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాలి. అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి. ప్రజల సమస్యలకు జవాబుదారీగా ఉండాలి. ప్రశ్నించే గొంతును బెదిరింపులతో అణచివేయడం సులభమే కావచ్చు. కానీ అలా చేస్తే ప్రశ్నలు ఆగవు. మరింత బలంగా వినిపిస్తాయి. ప్రజాస్వామ్యంలో అధికారానికి ఉన్న అసలైన బలం బెదిరింపుల్లో కాదు... ప్రజల విశ్వాసంలో ఉంది.

- కలకొండ రామకృష్ణ, సంపాదకులు

బొంకూరి మధుపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోం

ఉద్యోగాల పేరుతో వసూళ్లు..కైలాసం తీరుపై దళిత నాయకుల ధ్వజం – ఏసీపీకి ఫిర్యాదు చేసిన అంబేద్కర్ యువజన సంఘం



పెద్దపల్లి,సెప్టెంబర్12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

దళిత,బహుజన,అనగారిన వర్గాల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధుపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని సంఘం జాతీయ,రాష్ట్ర నాయకులు తీవ్రంగా హెచ్చరించారు.అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న బొంకూరి కైలాసం అక్రమాల చిట్టాను ఆధారాలతో సహా త్వరలోనే బయటపెడతామని స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు,మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, జిల్లా అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్‌లు పాల్గొని మాట్లాడుతూ 50 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘానికి రిజిస్ట్రేషన్ లేదంటూ బొంకూరి కైలాసం చేస్తూన్న ప్రచారం పచ్చి అబద్ధమని నాయకులు కొట్టిపారేశారు.తమ సంఘం 103/77 రిజిస్ట్రేషన్ నంబర్‌తో చట్టబద్ధంగా కొనసాగుతోందని స్పష్టం చేస్తూ,దానికి సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను విలేకరులకు చూపించారు.అంబేద్కర్ భవనం నిర్మాణం పేరుతో ఒక వ్యక్తి వద్ద రూ.30 లక్షలు తీసుకున్నారనడంలో ఎలాంటి నిజం లేదని,ఆ భవనానికి సంబంధించిన రెండు ఒరిజినల్ డాక్యుమెంట్లు అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వద్ద భద్రంగా ఉన్నాయని వివరించారు.లీగల్ ప్రామాణికత కలిగిన సంఘంపై,నిస్వార్థంగా పనిచేస్తున్న బొంకూరి మధుపై లేనిపోని నిందలు వేస్తూ,పెద్దపల్లికి రావద్దంటూ బెదిరింపులకు గురిచేయడం కైలాసం కుట్రపూరిత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.అక్రమాల చిట్టా విప్పుతాం గోదావరిఖని పట్టణంలోని ఓల్డ్ అశోక్ టాకీస్ వద్ద అడ్డకూలీగా,తాపీ మేస్త్రిగా జీవితాన్ని ప్రారంభించిన బొంకూరి కైలాసం, సులభంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతోనే దళిత నాయకుడి అవతారమెత్తాడని నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.మహనీయుల ఆశయ సాధన పేరుతో సంఘాన్ని అడ్డం పెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.ప్రభుత్వ ఉద్యోగాలు పెట్టిస్తానని నమ్మబలికి గుండారం గ్రామానికి చెందిన పలువురు మహిళల నుండి డబ్బులు వసూలు చేశాడని,ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పుకుని ఇప్పటివరకు ఎంతో మంది వద్ద వసూళ్లకు పాల్పడిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని,త్వరలోనే ఆ చిట్టానంతా బహిర్గతం చేస్తామని హెచ్చరించారు.

అంతేకాకుండా,కైలాసం నడుపుతున్న సంఘానికి ఎలాంటి రాష్ట్ర లేదా జిల్లా కమిటీలు లేవని,కేవలం భయభ్రాంతులకు గురిచేసేందుకే ఆ పూటకు కొంతమందికి డబ్బులిచ్చి ప్రెస్ మీట్లలో కూర్చోబెట్టుకుంటున్నాడని ఎద్దేవా చేశారు.

పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు సంఘం ప్రతిష్టకు భంగం కలిగిస్తూ, కావాలని అభాసుపాలు చేయడానికి ప్రయత్నిస్తున్న బొంకూరి కైలాసంపై పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో కేసులు పెడతామని,లీగల్‌గా కూడా ముందుకు వెళ్తామని వెల్లడించారు.నవిలేకరుల సమావేశం అనంతరం నాయకులు పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ,సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై నరేష్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. కైలాసంపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడంతో,పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ విలేకరుల సమావేశంలో సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్,రాష్ట్ర కార్యదర్శి పాల రాజేశం,జిల్లా కో–కన్వీనర్లు ఆకునూరి బాల అంకుష్,ఇంటిబిల్లి రవీంద్ర కుమార్,గొట్ట లింగయ్య,నక్క శంకర్, పొనుగంటి రాజనర్సు,బొచ్చు శంకర్, పానుగంటి రాజలింగంలతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు కాంపల్లి జీవన్ కుమార్,బొల్లి నందయ్య,నిర్భట్ల రాజయ్య, బొసెల్లి మహేష్,కుక్క అశోక్, ఉప్పులేటి పవన్ కుమార్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కుటుంబ ఆస్తి వివాదానికి పరిష్కారం

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాకలం) :–

జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా జగిత్యాల జిల్లా మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ కక్షిదారులు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా 23/2026లో కుటుంబ ఆస్తికి సంబంధించిన వివాదాన్ని ఇరుపక్షాల న్యాయవాదులు పరస్పర చర్చల ద్వారా రాజీమార్గంలో పరిష్కరించారు. మారు పద్మ తన తండ్రి స్వర్గీయ మారు తుక్కయ్య ఆస్తిలో తనకు రావలసిన 1/5 వంతు వాటా కోసం మారుగంగు, మారు లక్ష్మి, మల్లారపు మంజుల, కసిరెడ్డి అంజలిలపై దాఖలు చేసిన సివిల్ కేసులో ఈ రాజీ కుదిరింది. వాది తరపున న్యాయవాది బోయిని సత్యనారాయణ, ప్రతివాది మారుగంగు తరపున బక్కూరి రమేశ్, మారు లక్ష్మి తరపున న్యాయవాది పూడూరీ ఉమా, శంకర్, మల్లారపు మంజుల తరపున న్యాయవాది చిట్యాల శివకుమార్, కసిరెడ్డి అంజలి తరపున న్యాయవాది అమెటి రమేశ్ కుమార్ న్యాయవాదులుగా వ్యవహరించారు. కేసు దావాలో ఇరుపక్షాల పరస్పర ఒప్పందంతో వాది ప్రతి వాదులు తమ తమ మూలధనం తీసుకుని మారు గంగుకి కేసు లో పేర్కొన్న ఆస్తి పైన పూర్తి హక్కులు కల్పించారు. న్యాయవాదుల సమన్వయంతో కుటుంబ సభ్యులను రాజీమార్గానికి ఒప్పించి వివాదానికి సత్వర పరిష్కారం చూపించారు. లోక్ అదాలత్‌లో కుదిరిన రాజీకి సంబంధించి అవార్డు కాపీలను తక్షణమే న్యాయమూర్తి ఇరుపక్షాలకు అందజేశారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని కేసులను సత్వరంగా పరిష్కరించుకోవాలని, కుటుంబ వివాదాలను కోర్టుల ద్వారా మరింత దూరం చేసుకోకుండా రాజీమార్గం ద్వారా కుటుంబ విలువలు, పరస్పర సంబంధాలను కాపాడుకోవాలని న్యాయమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల యువ న్యాయ వాది బోయిని సత్యం లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాస్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ పార్టీ ముఖ్య కర్యకర్తల సమావేశం

రుద్రంగి, సెప్టెంబర్ 12,(ప్రజాకలం ప్రతినిధి)

బీఎస్పీపార్టీ మండల అధ్యక్షుడు దయ్యాల ఉదయ్ ఆధ్వర్యంలో శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమీవేశంలో రుద్రంగి గ్రామానికి చెందిన ధర్ల ఎల్లయ్య యాదవ్ బీఎస్పీ పార్టీలో చేరారు. పార్టీ జిల్లా కార్యదర్శి కట్కూరి రమేష్, వేములవాడ నియోజక వర్గ అధ్యక్షుడు కట్కూరి శంకర్ పార్టీ కండువా కప్పి ఎల్లయ్యను ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బహుజన సమాజ్ పార్టీని కాన్షీరామ్ బిసిల కోసమే స్థాపించడం జరిగిందని, ప్రస్తుత పార్టీలు అన్ని అగ్రకులాల ఆధిపత్యంలో కొనసాగుతున్నాయని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ల రాజ్యాధికారం కోసం బహుజన సమాజ్ పార్టీ లో చేరాలని పిలుపునిచ్చారు, అనంతరం ధర్ల ఎల్లయ్య ను వేములవాడ నియోజకవర్గం కార్యదర్శి గా నియమిస్తూ జిల్లా కార్యదర్శి కట్కూరి రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఏనుగందుల సతీష్, కోశాధికారి కట్కూరి వినోద్, నాయకులు కదాసు మహేందర్, సలహాదారుడు కదాసు అనిల్, గ్రామ అధ్యక్షుడు నల్ల నవదీప్, ప్రధాన కార్యదర్శి లింగాల రవీందర్, కోశాధికారి బొడ్డు చిరంజీవి, గసికంటి అరుణ్, అక్కెనపెల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌తో ఆస్తి వివాదానికి తెర

అక్కాతమ్ముళ్ల మధ్య రాజీ.. – 30 గ్రాముల బంగారంతో ముగిసిన పంచాయితీ

338 కేసులకు పరిష్కారం

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 12(ప్రజా కలం) ఆస్తి వివాదంతో దూరమైన అక్కాతమ్ముళ్లు జాతీయ లోక్‌అదాలత్ ద్వారా ఒక్కటయ్యారు. మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించిన లోక్‌అదాలత్‌లో బండలింగాపూర్‌కు చెందిన కాసబోయిన వనిత తన తమ్ముళ్లు రాకేష్, రూపేష్, చెల్లెలు కవితతో రాజీ కుదుర్చుకుని వివాదానికి ముగింపు పలికారు. వనిత తల్లి మృతిచెందిన అనంతరం తండ్రి రెండో వివాహం చేసుకున్నారు.

అనంతరం పినతల్లి పిల్లలతో విభేదాలు ఏర్పడటంతో వారసత్వ ఆస్తి విషయంలో వనిత ఓ.ఎస్. నం.142/2022 ద్వారా పార్టిషన్ సూట్ దాఖలు చేశారు. సమన్లు అందుకున్న రాకేష్ తరపున న్యాయవాది పసునూరి శ్రీనివాస్ జవాబు దాఖలు చేశారు. అయితే మీడియేషన్ కేంద్రం ద్వారా న్యాయవాది తునికి వేణుగోపాల్ కౌన్సెలింగ్ నిర్వహించడంతో కుటుంబ సభ్యుల మధ్య సయోధ్య కుదిరింది. తల్లికి చెందిన 30 గ్రాముల బంగారం వనితకు అందజేయడంతో వివాదం పరిష్కారమైంది. దీంతో శనివారం జరిగిన లోక్‌అదాలత్‌లో వనిత తన పార్టిషన్ సూట్‌ను ఉపసంహరించుకున్నారు. ఇకపై అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లుగా కలిసిమెలిసి ఉంటామని ప్రకటించారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి మాట్లాడుతూ.. పరస్పరం రాజీ చేసుకోవడం ద్వారా కుటుంబ బంధాలు మరింత బలపడతాయని అన్నారు. జాతీయ లోక్‌అదాలత్ ద్వారా శనివారం 338 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, ఏపీపీ ప్రణయ్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దయ్యా రాజారాం, లోక్‌అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడీ సుధాకర్, మీడియేషన్ కోఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేశ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

మట్టి గణపతుల పంపిణీ అభినందనీయం

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాకలం):– పర్యావరణ పరిరక్షణ కోసం ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేయడం అభినందనీయమని మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ అన్నారు. తుల గంగవ్వ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మెట్‌పల్లి కోర్టులో న్యాయవాదులకు ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మట్టి గణపతులను పంపిణీ చేసిన జడ్జి అజయ్ కుమార్ మాట్లాడుతూ.. సామాజిక సేవలో భాగంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. తుల రాజేందర్ మట్టి గణపతులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. న్యాయవాదులు సైతం మట్టి గణపతులను పూజించి ప్రజలకు ఆదర్శంగా నిలవడం శుభ పరిణామమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. తుల రాజేందర్ బార్ అసోసియేషన్‌కు టీ తాగేందుకు 150 స్టీల్ గ్లాసులను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, ఏపీపీ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, ఏజీపీ అబ్దుల్ హఫీజ్తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి గారి ఆశయాలను కొనసాగిస్తాం – సిపిఎం

నిర్మల్ సెప్టెంబర్ 12 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో సిపిఎం నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి 2వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుత రవేందర్ మాట్లాడుతూ, సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారని తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను మరింత ఉధృతం చేయడమే సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించడానికి నిజమైన మార్గమని అన్నారు. ఆయన చూపిన మార్గంలో సిపిఎం కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, బొమ్మెన సురేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంగామణి, లలిత, శైలేజా తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి

(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 12, ప్రజాకలం ప్రతినిధి.పర్వతగిరి మండలం సోమారం గ్రామానికి చెందిన రాపాక సమ్మక్క, బూర్గుమళ్ళ గ్రామానికి చెందిన బొబ్బాల లక్ష్మి చంద్రరెడ్డి, పర్వతగిరి గ్రామానికి చెందిన మడ్డి కుమారస్వామి ఇటీవల మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహాలకు వెళ్లి మృతుల పార్థివ దేహాలకు నివాళులర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్. ఈ పరామర్శ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఏయంసీ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రంగు కుమార్, మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, స్థానిక సర్పంచులు ఏర్పుల శ్రీనివాస్, ఎలికట్టె కృష్ణవేణి వేణు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మండల నాయకులు చింతల శ్రీనివాస్, బూర శ్యామ్, జంగిలి యాకయ్య, రంగు కుమార్ గౌడ్ (ఫర్టిలైజర్), బొట్ల భాస్కర్, సోషల్ మీడియా చిన్నపెల్లి అజయ్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కోలూర్ లో 80 శాతం ముగిసిన ఎస్.ఆర్ ఫారాల సేకరణ

తానూర్, సెప్టెంబర్ 12(ప్రజా కలం): మండలంలోని కోలూర్ గ్రామంలో ఓటర్ల జాబితా స్పెషల్ రివిజన్ (ఎస్.ఆర్) ఫారాల సేకరణ ప్రక్రియ 80 శాతం పూర్తయినట్లు బిఎల్ఓలు ఎం. ముత్తన్న, పి. పోతన్న తెలిపారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటర్ల నుంచి భర్తీ చేసిన ఎస్.ఆర్ ఫారాలను వారు స్వీకరించారు. ఈ సందర్భంగా బిఎల్ఓలు మాట్లాడుతూ... గ్రామస్థులు భర్తీ చేసిన ఫారాలను ఇళ్లలోనే ఉంచుకోకుండా వెంటనే బిఎల్ఓలకు అందించి, ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబారి నర్సారెడ్డి, స్థానిక నాయకుడు ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

కోలూర్ లో మహాదేవ్ శక్తి సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య సేవా శిబిరం

తానూర్, సెప్టెంబర్ 12(ప్రజా కలం): మండలంలోని కోలూర్ గ్రామ కళ్యాణ మండపంలో శనివారం మహాదేవ్ శక్తి సంస్థాన్, శివరాజయోగి ఆయుర్వేదిక్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య సేవా శిబిరం నిర్వహించారు,ఈ శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామస్తులు డి. నాగేష్, కె. ముత్యం, సాయినాథ్ తో పాటు స్థానిక నాయకులు భూమారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మురళి, సుధాకర్, శంకర్, గంగాధర్, ధర్మేందర్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

కేశవరెడ్డికి నివాళులర్పించిన బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్..

తల్లాడ సెప్టెంబర్ 12 ప్రజా కలం న్యూస్

తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి కేశవరెడ్డి ఇటీవల మృతి చెందారు. శనివారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏమి రెడ్డి కృష్ణారెడ్డి ఎర్రి నరసింహారావు, దగ్గుల శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.

స్వచ్ఛతే లక్ష్యంగా ఆర్‌సీఎఫ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

ఐనవోలు, సెప్టెంబర్ 12:-(ప్రజా కలం ప్రతినిధి)

స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్‌సీఎఫ్ ఆధ్వర్యంలో ఐనవోలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలో చెత్తను సేకరించి డస్ట్‌బిన్లలో వేయడం ద్వారా పరిశుభ్రతను కాపాడాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌సీఎఫ్ సేల్స్ అధికారి అభిజిత్ ఘాడి, ఎస్ఓ మేడం సునీత, ఐనవోలు సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అడ్డగుడి సతీష్ పాల్గొన్నారు. అలాగే ఐనవోలు నాయకులు బొల్లెపల్లి మహేష్ గౌడ్, అడెపు గణేష్, అమరవాది రమేష్, తీగల చంద్రశేఖర్, ఉమ్మగాని గణేష్ గౌడ్, జె. మనోహర్ బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆర్‌సీఎఫ్ డీలర్ సాయికిరణ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చలగంటి సాత్విక్ కుటుంబానికి అండగా నిలబడిన ఎంజెపి గురుకులాల కార్యదర్శి సైదులు

సెప్టెంబర్ 12, ప్రజాకలం ప్రతినిధి, హనుమకొండ :

జిల్లాలోని రఘునాథపాలెం మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న చలిగంటి సాత్విక్ నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా స్వేరోస్ మాజీ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజేంద్రప్రసాద్, ఏబిఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ లు సాత్విక్ కుటుంబ సభ్యులను పరామర్శించి విద్యార్థి సంఘాల తరఫున తమ వంతుగా ఆ కుటుంబానికి బాసటక నిలబడేందుకు క్వింటాల్ బియ్యం అందజేయడం జరిగింది. అనంతరం వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని ఎంజేపీ గురుకులాల సెక్రటరీ సైదులు తో ఫోన్లో మాట్లాడిస్తూ సాత్విక్ తల్లి ,తండ్రి మాట్లాడుతూ ఇంకో కుమారుడు మానసిక వైకల్యంతో బాధపడుతున్నారని, ఇద్దరు కుమారుల్లో పెద్ద కుమారుడు సాత్విక్ మృతిచెందగా, చిన్న కుమారుడు మూగవాడని తెలిపారు. చిన్న కుమారుడి వైద్య ఖర్చుల కోసం తల్లి హైదరాబాద్‌లో ఇళ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నట్లు చెప్పారు. వెంటనే సైదులు జిల్లా అధికారుల ద్వారా వారి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సొసైటీ తరఫున రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందించాలని సెక్రటరీ సైదులు ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు గురుకుల సిబ్బంది ఇవాళ సాత్విక్ కుటుంబానికి రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. అలాగే హైదరాబాద్ పరిసర ప్రాంతంలోని ఎంజేపీ గురుకుల పాఠశాలలో సాత్విక్ తల్లికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తానని సైదులు హామీ ఇచ్చారు. కుటుంబానికి అండగా నిలిచిన సెక్రటరీ సైదులకు ఏబిఎస్ఎఫ్, స్వేరోస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

నిజాయతీ చాటిన 108 సిబ్బంది

మానవత్వం చాటారు..నగదు అందజేశారు.. నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం.. ప్రమాద బాధిత మృతుడి కుటుంబానికి రూ.50వేలు అందజేత

ప్రజల హృదయాలు గెలిచిన ఆపద్భాందవులు – పలువురి ప్రశంసలు

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, సెప్టెంబర్ 12:

ఈరోజుల్లో ఎక్కడ చూసినా అవినీతి, అన్యాయం, అక్రమాలు, బూతద్దంతో వెతికిన కానరాని పరిస్థితి కానీ అందుకు భిన్నంగా ఎటపాక మండలం 108 అంబులెన్స్ సిబ్బంది నిజాయతీ నిరూపించారు. వివరాల్లోకెళ్తే.. నెల్లిపాక అంబులెన్స్ వవ్ లక్ష్మణ్, పైలెట్ మహేష్ కొల్లుగూడెం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాద ఘటనలో క్షతగాత్రుణ్ణి భద్రాచలం తరలించేందుకు వెళ్లారు. అంబులెన్స్ లో భద్రాచలం తీసుకెళ్లి తిరిగి నెల్లిపాక పిహెచ్సీ కి చేరుకున్నారు. అంబులెన్స్ మొత్తం రక్తంతో ఉండాలతో శుభ్రం చేస్తున్న క్రమంలో ఓ కవర్ గుర్తించారు. హుటాహుటిన బాధితులకు సంప్రదించారు. వారి నంబర్ కలవకపోవడంతో వేరే ప్రయత్నం చేసి భద్రాచలంలో ఉన్న వాళ్ళ బంధువులకు కవర్ అప్పగించారు. అక్కడే కవర్లో నగదు లెక్కించిన క్షత్ర గాత్రుడు బంధువులు రూ. 50వేలు ఉన్నాయని , అంబులెన్స్ సిబ్బంది సాయం మరిచి పోలేనిదని ధన్యవాదాలు తెలిపారు. అవకాశ వాదం గా ఉండకుండా ప్రలోభాలకు గురి కాకుండా దురాశ పడకుండా దొరికిన నగదు తెచ్చి ఇచ్చి నిజాయతీ చాటిన 108 సిబ్బందిపై పలువురు ప్రశంసల వర్షం కురిపించారు. ఏదేమైనా అంబులెన్స్ స్టాఫ్ చేసిన పని అభినందనీయం.

కాంగ్రెస్‌లోకి వలసల జోరు

కామంచికల్ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్, సీపీఐ నుంచి కుటుంబాల చేరిక.

పాలేరు సెప్టెంబర్ 12(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని శనివారం కామంచికల్ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. శనివారం ఖమ్మంలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని అన్నారు. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను గడపగడపకూ చేరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా పాలనకు జై.. కాంగ్రెస్‌లో చేరికలకు సై అంటూ వలసల జోరు కొనసాగుతోందని అన్నారు.కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రతాపనేని రఘు, మాజీ సర్పంచ్ యాదా లింగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మక్కా మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కె. మైబు, జంగాల రామారావు, చింతకాయల వెంకన్న, బండారు నాగేశ్వరరావు, దాసరి వెంకటనారాయణ, అనంతనేని మురళి, లక్ష్మణ్, జంగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్ కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలి

– సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 12(ప్రజా కలం న్యూస్) నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ తదితర కార్మికుల వేతనాలు 26,000 చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని పనికి తగ్గ వేతనం లభించడం లేదని ఆయన సందర్భంగా అన్నారు. మరొక వైపు జరుగుతున్న ధరలకు కనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాల్సి ఉన్న ప్రభుత్వాలు అధికారులు మాత్రం కనీసం వేతనం అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన అన్నారు. 80 ఏళ్ల స్వాతంత్ర అనంతరం కూడా ఇప్పటికీ కార్మికులు కనీస వేతనాలు లేక ఉద్యోగ భద్రత లేక జీవిస్తున్నారని ఆయన అన్నారు. 330 పడకల జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 16,500 వేతనం చెల్లించాల్సి ఉన్న ఈఎస్ఐ పీఎఫ్ ఫోను కేవలం పదివేల

400 రూపాయలు చెల్లిస్తూ కార్మికులతో పని చేయించుకుంటున్నారని పెరిగిన ధరలతో పోలిస్తే వేతనం ఏమాత్రం సరిపోవడం లేదని ఇప్పటికైనా జీవో నెంబర్ 60 అమలు చేసి 16,500 వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని కార్మికుల కనీస వేతనం అమలు చేసే వరకు పోరాటాల నిర్వహిస్తామని ఆయన సందర్భంగా అన్నారు అనంతరం హాస్పిటల్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి పొదిల రామయ్య కార్మికులు బాలకృష్ణమ్మ బాలమణి రాధా రేణుక కృష్ణమ్మ మణెమ్మ పుష్ప శేషమ్మ వెంకటమ్మ మహేశ్వరి మహేష్ కృష్ణవేణి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

18 ఏళ్లు నిండిన యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 12, ప్రజాకలం ప్రతినిధి:పర్వతగిరి మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ చీదురు శంకర్, బీఎల్ఓ శోభ ఆధ్వర్యంలో యువతకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన యువతకు ఓటు నమోదు ప్రక్రియ, అవసరమైన వివరాలు, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా 18 ఏళ్లు నిండిన ఓ యువకుడికి నూతన ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ప్రతి అర్హుడైన యువత తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సర్పంచ్ చీదురు శంకర్ సూచించారు. యువతలో ఓటు హక్కుపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

కేశవరెడ్డి అకాల మృతి బాధాకరం

నివాళులర్పించిన మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి..

తల్లాడ సెప్టెంబర్ 12, (ప్రజా కలం న్యూస్): కేశవరెడ్డి అకాల మృతి చెందటం ఎంతో బాధాకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం కేశవరెడ్డి దశదిన కర్మ గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దయాకర్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు గోడుగునూరి లక్ష్మారెడ్డి, నాయకులు తుమ్మలపల్లి రమేష్, వెర్రి నరసింహారావు, కోడూరు వీర కృష్ణ, దిరిశాల నరసింహారావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్.యాకూబ్ పాషా తదితరులు ఉన్నారు.

వికలాంగురాలిపై దాడి చేసిన వారిపై 2016 చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలి

ఎన్ పి ఆర్ డి వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిశ్వర్ డిమాండ్

సాధారణ సెక్షన్లతో కేసు నమోదు చేస్తే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరిక

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 12 (ప్రజా కలం): నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం సర్వారెడ్డిపల్లి (కిష్టంపల్లి) గ్రామానికి చెందిన వికలాంగురాలు అక్కి శ్యామల (35)పై దాడి చేసిన వ్యక్తులపై వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం-2016 ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వికలాంగురాలిపై జరిగిన దాడి ఘటనలో 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం కాకుండా సాధారణ సెక్షన్ల కింద మాత్రమే కేసులు నమోదు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమకు సమాచారం అందిందని ఆయన తెలిపారు. శ్యామల ఇంటిపైకి దౌర్జన్యంగా వెళ్లి ఆమెపై దాడి చేయడమే కాకుండా బాధితురాలిపైనే కేసు నమోదు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని బాలీశ్వర్ ఆరోపించారు. వికలాంగురాలైన శ్యామలను ఎలాంటి వేధింపులకు గురిచేసినా,తప్పుడు కేసులు నమోదు చేసినా ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. బాధితురాలికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దాడికి పాల్పడిన వారిపై వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం-2016 నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి తోటి నాయకుల అండ

దశదిన కార్యక్రమానికి 50 కిలోల బియ్యం అందజేత

పాలేరు సెప్టెంబర్ 12(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండలం పరిశీలన శనివారం పాలేరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త గోపె రమేష్ తండ్రి గోపె నరసయ్య ఇటీవల మృతి చెందడంతో, వారి కుటుంబాన్ని తోటి నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. నరసయ్య దశదిన (పెద్దకర్మ) కార్యక్రమం సందర్భంగా కుటుంబానికి అవసరమైన సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కష్టకాలంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి తోటి నాయకులు అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపె రాము, దాసరి బాలకృష్ణ, షేక్ రంజాన్, అద్దంకి ఉపేంద్రచారి, గోపె రమేష్, గోపె శ్రీను, గోపె ఉపేందర్, గోపె నాగయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

రాజీ మార్గమే రాజ మార్గం

రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో రాజీ పడవచ్చు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నాగరాజు
- జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ లో 3 వ జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ఖమ్మం, సెప్టెంబర్ 12(ప్రజా కలం న్యూస్)

రాజీ మార్గమే రాజ మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి, సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు తెలుపారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం ఖమ్మం న్యాయ సేవా సదన్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 15 లోక్ అదాలత్ బెంచ్‌ల ఏర్పాటు చేసినట్లు, ఇందులో ఖమ్మం హెడ్ క్వార్టర్ లో 9, సత్తుపల్లిలో 3, మధిరలో 3 బెంచ్ లు ఉన్నాయని అన్నారు. ప్రజలకు వేగంగా, సమర్థవంతంగా న్యాయం అందించేందుకు వీటిని ఏర్పాటుచేశామన్నారు. సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ/వైవాహిక వివాదాలు, ప్రీ-లిటిగేషన్ కేసులు, వినియోగదారుల వివాదాలు, రాజీపడదగ్గ కేసులన్నీ లోక్ అదాలత్ లో పరిష్కారం అవుతాయన్నారు. ప్రాచీన కాలం నుంచే మన సంస్కృతిలో సామరస్య పరిష్కార వ్యవస్థలు ఉన్నాయని, లోక్ అదాలత్ అనేది వివాదాలను త్వరగా, తక్కువ ఖర్చుతో ముగించే సరళమైన మార్గమని తెలిపారు. కోర్టు ఫీజులు చెల్లించి ఉంటే వాటిని సంబంధిత పక్షాలకు తిరిగి చెల్లిస్తారని, లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమైన చట్టబద్ధత కలిగి ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా సమయం, ధనం ఆదా అవుతుందని, కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా, కక్షలు-కార్పణ్యాలు లేకుండా రెండు పక్షాలకూ విన్-విన్ ఫలితం లభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.

ఇరుపక్షాల అంగీకారంతో తీర్పు వెలువడటం వల్ల మళ్లీ ఉన్నత కోర్టుల్లో అప్పీలు చేసుకునే అవసరం ఉండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అన్నారు. గతంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లలో ఖమ్మం జిల్లా న్యాయశాఖ, పోలీసు విభాగం, న్యాయవాదుల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోనే 5వ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ వంటి మెట్రోపాలిటన్ ప్రాంతాలతో పోటీపడి ఈ స్థాయిని సాధించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, సమాజంలో వివాదాలను పరస్పర అవగాహన, ఒప్పందాల ద్వారా పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అత్యంత ప్రాముఖ్యమైన వేదిక అని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల బాధితులకు, వివాదంలో ఉన్న ఇరువర్గాలకు సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు చట్టబద్ధమైన శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. చిన్న చిన్న వివాదాలను ఇరుపక్షాలు కూర్చుని మాట్లాడుకోవడం వల్ల న్యాయస్థానాలపై కేసుల భారం తగ్గుతుందని తెలిపారు. పోలీసు శాఖ, బార్ కౌన్సిల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయధికారులు సమన్వయంతో పనిచేసి లోక్ అదాలత్ ద్వారా గరిష్ట సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని అన్నారు. గత లోక్ అదాలత్‌లో దాదాపు 5,800 కేసులు పరిష్కారం కాగా, ప్రస్తుతం 7,800 కేసులు సిద్ధంగా ఉన్నాయని, ఈ సంఖ్యను 10,000 దాటించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ వివాదాలను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో పరిష్కారం అయిన కేసులకు సంబంధించి చెక్కులను ప్రధాన న్యాయమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కోర్ట్ న్యాయమూర్తి వీ. శీనయ్య, ఎస్సీ, ఎస్టీ కోర్ట్ న్యాయమూర్తి పి.పి. కృష్ణార్జున్, కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి మహేష్ నాథ్, బార్ కౌన్సిల్ సభ్యులు ఎం. శ్రీనివాస రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్, జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి దేవీ మానస, న్యాయమూర్తులు కల్పన, శివరంజని, మురళీమోహన్, జ్యోతిర్మయి, రజని, బిందుప్రియ, ప్రవీణ్, నాగలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్యానెల్ అడ్వకేట్లు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకింగ్/ ఇన్సూరెన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వనపట్లలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహ భూమిపూజ

- ఫూలే విగ్రహ స్థాపన అంటే భారత విద్యా జ్యోతిని నిలబెట్టుకోవడమే
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 12 (ప్రజాకలం): నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహ ఏర్పాటుకు శనివారం ఘనంగా భూమిపూజ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. వనపట్ల సర్పంచ్ వాసుదేవుడు తెలంగాణ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు సిగిరెడ్డి నిరంజన్ రెడ్డి,లక్ష్మారెడ్డి డా.వి. శ్రీనివాసు గౌడ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఫూలే విగ్రహాన్ని స్థాపించడం అంటే భారతదేశంలో విద్యా జ్యోతిని, సామాజిక చైతన్యాన్ని నిలబెట్టుకోవడమేనని అన్నారు. సమాజంలో సాంఘిక సమానత్వం కోసం మహాత్మా జ్యోతిరావు ఫూలే చేసిన త్యాగాలు, పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్య, మానవ హక్కుల కోసం కృషి చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే అని అన్నారు. ఆయన ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మహిళా విద్యాకోసం మహాత్మా జోతిభపూలే ఎంతో కృషి చేసారన్నారు నమన్త నమన్యలకు విద్యాయే వెలుగని నమ్మిన మహనీయుడు జోతిభపూలే అని పోర్కొన్నారు అయన చూపిన మార్గంలో సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య మాట్లాడుతూ సత్యశోదక్ సమాజ్ ద్వారా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి పూలే విశేష కృషి చేసారని అన్నారు కులవివక్ష అంటరానితనం సామజిక అసమానతల నిర్మూలనకు ఉద్యమానికి బాటలు వేసిన మహనీయుడు మహాత్మ జోతిబా పూలే అని కొనియాడారు.పూలే సిద్ధాంతాలు నేటి భారత సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ నాయకులు కొండ కింది మన్యపు రెడ్డి శ్రీశైలం యాదవ్ భుషపాగ రాములు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రజాస్వామ్యాన్ని యువత పరిరక్షించాలి

- సీతారాం ఏచూరి పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి
- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 12 (ప్రజా కలం) : దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు యువత ముందుకు రావాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు పిలుపునిచ్చారు.డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటీయు కార్యాలయం నందు భారత కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ ప్రముఖ నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి. శివశంకర్, కార్యదర్శి నాగపూర్ మధు మాట్లాడుతూ, సీతారాం ఏచూరి ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ తన జీవితాంతం పీడిత, తాడిత ప్రజల కోసం పోరాటం చేశారని కొనియాడారు. ఢిల్లీలోని జేఎన్‌యూలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని నడిపించి దేశ యువతకు దిక్సూచిగా నిలిచారని గుర్తు చేశారు. సీతారాం ఏచూరి చూపిన ఉద్యమ స్ఫూర్తి నేటికీ దేశవ్యాప్తంగా కొనసాగుతోందని తెలిపారు. ఇటీవల జరిగిన 'జెన్ జీ' ఉద్యమాల్లో కూడా యువత, విద్యార్థులు ముందుండి పోరాటాలను నడిపించారని పేర్కొన్నారు. ఆయా పోరాటాల్లో విద్యార్థి, యువజన సంఘాలు పోషించిన పాత్రను దేశమంతా గుర్తించిందన్నారు. నేడు ప్రజాసమస్యలపై విద్యార్థి, యువజన సంఘాలే ప్రధానంగా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు దేశంలో అనేక జాతీయ సంస్థలు ప్రభుత్వ రంగంలో ఉండేవని, ప్రస్తుతం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వాటిని ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని విమర్శించారు. దీనివల్ల దేశంలో పేదలు మరింత పేదలుగా, ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు భారీ మొత్తంలో రుణమాఫీలు చేస్తున్నారని విమర్శించారు. మోడీ అధికారంలోకి రాకముందు స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని దేశంలోకి తీసుకొచ్చి భారతీయులకు సమాన వాటాలు పంచుతామని అన్న వాగ్దానం ఏమైందని విమర్శించారు.ఈ హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు అంతేకాకుండా విదేశీ పెట్టుబడుల పేరుతో కార్పొరేట్ సంస్థలు దేశంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రభుత్వ రాయితీలు పొందుతున్నాయని దీనికి ఎవరు బాధ్యులని వారు ప్రశ్నించారు. దేశ శ్రేయస్సుకోసం పీడిత ప్రజల హక్కుల కోసం సీతారాం ఏచూరి చూపిన పోరాట స్ఫూర్తిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్మయ్య సహాయ కార్యదర్శి భీముడు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మేస్త్రి శీను మండల కమిటీ సభ్యుడు సురేష్ సుల్తాన్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

76-దేవరకద్ర నియోజకవర్గ అధికారులతో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సమీక్ష

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 12:

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 12: ఓటర్ల జాబితాను దోషరహితంగా, పారదర్శకంగా రూపొందించేందుకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పకడ్బందీగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. 76-దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తహశీల్దార్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు , దీూూ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో SIR-2026 కార్యక్రమం పురోగతిని అదనపు కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాల పరిశీలనను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్దేశిత గడువులోగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాలో గుర్తించిన వ్యత్యాసాలు, అన్‌మ్యాప్డ్ ఓట్లు, ఇతర మార్పులకు సంబంధించి అవసరమైన నోటీసులను సంబంధిత ఓటర్లకు వెంటనే అందజేయాలని దీూూలను ఆదేశించారు. క్షేత్రస్థాయి విచారణలను పారదర్శకంగా నిర్వహించి, నివేదికలను సకాలంలో సమర్పించాలని సూచించారు.

ఫారం-6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం-7 ద్వారా తొలగింపులు/ఆక్షేపణలు, ఫారం-8 ద్వారా మార్పులు, సవరణలకు అందిన దరఖాస్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు.

ప్రత్యేక ప్రచార దినాల్లో స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

సెప్టెంబర్ 12వ తేదీతో ప్రత్యేక ప్రచార దినాలు ముగిసిన నేపథ్యంలో, ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల నుంచి స్వీకరించిన దరఖాస్తులు, అభ్యర్థనలు, సవరణలకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు పరిశీలించి, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక ప్రచార దినాల్లో స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.

దీూూ సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ దీూూలు నిర్వహించిన పనులను క్రాస్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. ఓటర్ల వివరాల పరిశీలన, దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం లేదా నిర్లక్ష్యం వహించే వారిపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి

18 ఏళ్లు నిండిన అర్హులైన యువతతో పాటు ఓటర్లందరూ తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. ఓటర్ల వివరాల్లో ఏవైనా తప్పులు, మార్పులు ఉన్నట్లయితే సంబంధిత అధికారులు, ఎన్నికల సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు.

కొత్త ఓటరు నమోదు, పేరు తొలగింపు లేదా వివరాల సవరణకు సంబంధించి ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఆన్‌లైన్‌లో కూడా సంబంధిత దరఖాస్తులను సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు.

దోషరహితమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు అధికారులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఓటర్లు కూడా తమ వివరాలను సరిచూసుకుని సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ కోరారు.

ఆవిష్కరణలకు వేదికగా శ్రీ చైతన్య

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2026లో విద్యార్థుల ప్రతిభకు పదును.

పాలేరు సెప్టెంబర్ 13(ప్రజా కలం న్యూస్)

విద్యార్థుల ఆలోచనా శక్తిని సాంకేతిక ఆవిష్కరణలుగా మలుస్తూ, దేశంలోని వాస్తవ సమస్యలకు వినూత్న పరిష్కారాలను అన్వేషించే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2026 విద్యార్థుల్లో సృజనాత్మకతకు నూతనోత్సాహాన్ని అందిస్తోందని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక అన్నారు.

కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2026 అంతర్గత పోటీల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, పరిశోధనా దృక్పథం, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. దేశంలోని వివిధ రంగాలకు సంబంధించిన వాస్తవ సమస్యలను సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కరించేందుకు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ గొప్ప వేదికగా నిలుస్తోందన్నారు. కళాశాలలో నిర్వహించిన అంతర్గత పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. మొత్తం 78 జట్లు పోటీల్లో పాల్గొనగా, ప్రతిభ ఆధారంగా 43 జట్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. విద్యార్థులు తమ ఆలోచనలను ఆచరణాత్మక పరిష్కారాలుగా అభివృద్ధి చేసి సాంకేతిక రంగంలో తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నారని అన్నారు. కళాశాల డీన్ డాక్టర్ వి. సుదర్శన్ మాట్లాడుతూ.. భారత విద్యా మంత్రిత్వ శాఖ, ఏఐసీటీఈ, ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ విద్యార్థులకు అనుభవాత్మక అభ్యాసానికి చక్కటి వేదికగా నిలుస్తోందన్నారు. విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సమస్యలను గుర్తించడం, సమాచారాన్ని సేకరించడం, పరిశోధన చేయడం, పరిష్కారాలను రూపొందించడం, ప్రోటోటైప్ అభివృద్ధి, కోడింగ్, టెస్టింగ్ వంటి దశలను పూర్తి చేస్తూ తమ ఆలోచనలకు ఆచరణాత్మక రూపం ఇస్తున్నారని తెలిపారు.

కళాశాల రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ మురళీ మోహన్ మాట్లాడుతూ.. కృత్రిమ మేధస్సు (ఏఐ), ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్‌తో పాటు సామాజిక సమస్యలకు సంబంధించిన పలు వినూత్న ప్రాజెక్టులను విద్యార్థులు రూపొందించారని తెలిపారు.డిసెంబరులో నిర్వహించనున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2026 గ్రాండ్ ఫినాలేలో విజేతలకు రూ.1.50 లక్షల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు మరింత ఉత్సాహంతో తమ ప్రాజెక్టులను మెరుగుపరుచుకుని విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

ప్రాబ్లమ్ ఐడెంటిఫికేషన్ - రీసెర్చ్ -ఇన్నోవేషన్ - ప్రోటోటైప్ - టెస్టింగ్ - సొల్యూషన్ అనే సమగ్ర ప్రక్రియ ద్వారా విద్యార్థుల ఆలోచనలను ఆవిష్కరణలుగా మార్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోందని నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాంబాబు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, రీసెర్చ్ కోఆర్డినేటర్లు, మెంటర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్లోరోక్విన్ టాబ్లెట్స్ వలన అస్వస్థతకు గురైన బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మరియు అరకు ఎంపీ

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, సెప్టెంబర్ 12

ఎటపాక మండలం గొల్ల గుప్ప గ్రామంలో క్లోరో క్విన్ టాబ్లెట్స్ వలన అస్వస్థతకు గురైన బాధిత కుటుంబాలను పరామర్శించడానికి అరకు గౌరవ ఎంపీ డాక్టర్ తనూజ రాణి మరియు గౌరవ మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి శనివారం నాడు గొల్ల గుప్ప గ్రామంలో ఎటపాక మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి బాధ్యత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ ఇది కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగిందని దానిని వెలుగులోకి రాకుండా చేశారని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన బాధితులను ఆదుకోవాలని, అంతేకాకుండా చనిపోయిన పాప కుటుంబానికి పెద్ద మొత్తంలో ఎక్స్గ్రేషియా ప్రకటించాలని లేనిపక్షంలో మరో మూడు రోజులు చూసి ఎతభాగ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో నిరసన కార్యక్రమం చేపట్టి భారీ రాస్తారోకో నిర్వహించనున్నట్లు వారి సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా లక్ష్మీపురం పీహెచ్ సీ సెంటర్ కు ఒక అంబులెన్స్ ను, గొల్ల గుప్ప గ్రామానికి వెళ్లే రహదారికి సోలార్ లైటింగ్ను ఏర్పాటు చేస్తానని వాటిని ఎంపీ నిధుల నుంచి విడుదల చేస్తానని చెప్పి ఈ సందర్భంగా ఎంపీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, ఎంపీపీ కాకామేశ్వరి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర రేవతి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, యువజన విభాగం మండల అధ్యక్షుడు తోట శశి కుమార్ , మండల ప్రధాన కార్యదర్శి ఆకుల దయాకర్, పబ్లిసిటీ విభాగం మండల అధ్యక్షుడు ముత్తి బోయిన రాము, ఎంపీటీసీ బూరశీ అంజలి, మండలం కార్యదర్శి ముక్కు కల్పన, సీనియర్ నాయకులు రంభాల నాగేశ్వరరావు , ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చిచ్చడి రామారావు, సర్పంచ్ లక్ష్మణ్, స్టూడెంట్ వింగ్ విభాగం అధ్యక్షుడు మై సాక్షి రాకేష్ గజ్జల శ్రీనివాస్, బత్తుల మహేష్, మరియు ఎటుపాక మండలంలో ఉన్నటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే

ఉత్తమ వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ – ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు కృషి చేయాలి
- సిరిపురంలో జూనియర్ కాలేజ్ ఐటిఐ, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులపై అధికారులకు దిశానిర్దేశం
- మధిర జూనియర్, డిగ్రీ కాలేజీ భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసి, నియోజకవర్గం లోని వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, మధిర, సెప్టెంబరు 12
(ప్రజా కలం న్యూస్)

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన, వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.

శనివారం మధిర పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలు, ఔషధాల లభ్యత, వార్డుల నిర్వహణ, రోగుల నమోదు విధానం, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులు, బందువులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వ

ప్రధాన లక్ష్యమని అన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై పూర్తి విశ్వాసంతో సేవలు పొందేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.

రోగులకి సకల సౌకర్యాలు ఉండాలని మధిర హాస్పిటల్లో అన్ని వైద్య సేవలు దొరుకుతాయనే విశ్వాసాన్ని నమ్మకాన్ని మధిర ప్రజలకే కాకుండా చుట్టుపక్కల నియోజకవర్గం ప్రజలకి కల్గించాలని అన్నారు.

ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర వెడిసిన్ తో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన స్టాక్‌ను నిర్వహించాలని తెలిపారు.

గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని రకాల నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ఆ లక్ష్య సాధనలో ప్రతి వైద్యుడు, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

వాతావరణం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అంతకు ముందు మధిర మండలం కేంద్రంలో నూతనంగా మూడు కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నాలుగు కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అదనపు భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణ పనులు, అలాగే ఐటిఐ భవనం, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఖమ్మం జోన్ స్థాయి వాయిస్ ఆఫ్ గురు - 2026 పోటీలు

ఖమ్మం సెప్టెంబర్ 12(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో ఖమ్మం జోన్ స్థాయిలో నిర్వహించిన "వాయిస్ ఆఫ్ గురు – 2026" (ద టీచర్ స్పీకింగ్ ఛాంపియన్షిప్) కార్యక్రమం ఘనంగా జరిగింది . ఉపాధ్యాయులలోని వక్తృత్వ నైపుణ్యాలను వెలికితీసి వారి

ఆలోచనలను సమాజానికి చేరవేయాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఖమ్మం జోన్‌కు చెందిన వివిధ నారాయణ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని విద్య, విలువలు , నాయకత్వం , విద్యార్థుల అభివృద్ధి వంటి అంశాలపై తమ అభిప్రాయాలను సమర్థవంతంగా వ్యక్తపరిచారు . పోటీలు అత్యంత ఆసక్తికరంగా సాగగా , ఉపాధ్యాయుల ప్రసంగ నైపుణ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి . జోన్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను నిర్వాహకులు అభినందించి , భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు , వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నారాయణ విద్యాసంస్థల ఏ.జి.ఎం ఎస్. రాంకీ , ఆర్.ఐ క్రాంతి కుమార్ , కోఆర్డినేటర్ వినోదలక్ష్మి , పాఠశాల ప్రిన్సిపల్ జి.నవీన్ కుమార్ , లైఫ్ స్కిల్స్ ట్రైనర్ నరేష్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కేశవరెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

తల్లాడ సెప్టెంబర్ 12 ప్రజా కలం న్యూస్

తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి కేశవరెడ్డి ఇటీవల మృతి చెందారు. శనివారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, పాలెపు రామారావు, ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు (జివిఆర్), నాయకులు కోడూరు వీర కృష్ణ, కోడూరు నాగేశ్వరరావు, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, శీలాం శ్రీనివాసరెడ్డి, కాంపాటి శశికుమార్, సంగసాని శ్రీనివాసరావు, వజ్రాల నర్సిరెడ్డి, రామిరెడ్డి, వెంకట్, తదితరులు ఉన్నారు.

ఉర్దూ భాషకు ఉజ్వల భవిష్యత్తు ఉంది

– పిడుగురాళ్ల ఎంఈఓ ఎండీ. ఖాసిం వెల్లడి

పిడుగురాళ్ల : ఉర్దూ భాషకు ఉజ్వల భవిష్యత్తు ఉందని పిడుగురాళ్ల మండల విద్యాశాఖ అధికారి ఎండి. ఖాసిం అన్నారు. పిడుగురాళ్ల మండలంలోని బ్రాహ్మణపల్లి లో గల మండల ప్రాథమిక పాఠశాల ఉర్దూను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అసెంబ్లీలో ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కుల మతాలకు అతీతంగా అందరూ ఉర్దూ భాష నేర్చుకోవచ్చని, ఉర్దూ భాష నేర్చుకోవటం వలన ఉజ్వల భవిష్యత్తు ఉందని అన్నారు. అనంతరం మండల ప్రాథమిక పాఠశాల అంజనీపురం తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను, ఎఫ్ ఏ వన్ మార్కుల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆట పాటల ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయురాలిని అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

బద్వేలు : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా బద్వేలు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు శుక్రవారం బద్వేలు టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.బద్వేలు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను ఇన్చార్జి గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ,ప్రజా సమస్యలు,వ్యక్తిగత ఇబ్బందులకు సంబంధించి ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియచేయవచ్చని బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పేర్కొన్నారు.

ప్రతి రైతు ఈ-కేవైసీను త్వరగా పూర్తి చేసుకోవాలి

తుగ్గలి:పంట వేసిన ప్రతి ఒక్క రైతు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. మండల పరిధిలోని గల శభాష్ పురం గ్రామంలోని గల రైతు సేవ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి,రైతుల ఈ-కేవైసి ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఆలస్యం చేయకుండా తమ పరిధిలోని గల రైతు సేవ కేంద్రానికి వెళ్లి గాని,తమ మొబైల్ ఓటిపి ల ద్వారా గాని ఈ-కేవైసీను పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.ఈ కేవైసీ ను పూర్తి చేసిన రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాల వర్తిస్తాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు ఆదినారాయణ,మోహన్,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

గంగాధర మైనారిటీ గురుకుల పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానం

చొప్పదండి : కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మల్లికార్జున్ మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ దమ్మని రాము పాల్గొని వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల మరియు కళాశాలకు చెందిన వై విశ్వకర్మ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నిక చేసి ఘనంగా సన్మానించారు. అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల ప్రిన్సిపల్ బొజ్జ సురేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వకర్మ బెస్ట్ టీచర్ గా అవార్డు అందుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన చేసిన సేవలు మరువలేనివి హిందీ ఉపాధ్యాయినిగా పిజిటిగా పనిచేసే గత ఎనిమిది సంవత్సరాల నుండి గురుకులంలో అత్యున్నత విజయం అందిస్తూ సిన్సియారిటీకి మారుపేరుగా నిలిచినటువంటి వై విశ్వకర్మ గారిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు మరిన్ని అవార్డులు అందుకోవాలని రాను రోజుల్లో అనేక మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా నిర్మించడంలో తన వంతు పాత్ర పోషించాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే శ్రీగణేష్ కు సన్మానం

సికింద్రాబాద్: కంటోన్మెంట్‌లో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, మరమ్మత్తులు నిమిత్తం రూ 8.50కోట్ల నిధులు మంజూరు అయిన సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ ను కాంగ్రెస్ నేతలు, ప్రజలు కలిసి ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ వ్యాప్తంగా కమ్యూనిటీ హాళ్లకు సంబంధించి 28 పనులకు ఆమోదం లభించిందని, వీటికి 8.5కోట్ల నిధులు మంజూరు కావడం కోసం సహకరించిన నగర ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, నిధుల మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే ఆంధ్ర,తెలంగాణ రెండు ప్రభుత్వాలను వదిలిపెట్టం

– సిపిఎం పోలవరం జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి.

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, సెప్టెంబర్–12:

'రాజుపేట నుండి కన్నాయిగూడెం వరకు ఉన్న జాతీయ రహదారిని త్వరగా నిర్మించకపోతే ఆంధ్ర,తెలంగాణ ఈ రెండు ప్రభుత్వాల పై పోరాడుతామని' సిపిఎం పార్టీ పోలవరం జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి. హెచ్చరించారు.

గత నాలుగు ఐదు సంవత్సరాలుగా అస్తవ్యస్తంగా గోతుల మయం అయిపోయి వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే విధంగా ఈ జాతీయ రహదారి ఉందని, అనేక ప్రమాదాలు కూడా జరిగాయని ఐ.వి. అన్నారు. ఈ రోడ్డుకి కొన్ని సందర్భాల్లో అధికారులు చిన్న చిన్న రిపేర్లు చేపించారు తప్ప, ప్రభుత్వాలు ఈ రోడ్డును పట్టించుకోటా లేదని ఆయన ఆవేదన చెందారు. ఈ రోడ్డు పెద్ద పెద్ద గోతులతో వాహనాలు నడపడానికి కూడా అణువుగా లేదని, అందువలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఐ.వి. అన్నారు. అసలే రోడ్డు సరిగా లేదని ప్రజలు బాధపడుతుంటే "మూలిగే నక్కపై దాటిపండు పడ్డట్టుగా" ఇసుక లారీలు లోడులతోటి ఈ రహదారిపై తిరగటం వలన ఆ గోతులు మరింత పెద్దవైనాయని ఆయన అన్నారు. కన్నాయిగూడెం, పిచికలపాడు, ఎటపాక ఈ మూడు పంచాయతీల పరిధిలో ఉన్న ప్రజలు, అలాగే మండల ఆఫీసులన్నీ ఎటపాక లో ఉండటం వలన మండలంలో ఉన్న ప్రజలు, మండల కార్యాలయాల్లో ఉన్న పనులు చేసుకోవడానికి అటు రావడానికే భయపడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఈ రోడ్డు అంత అధ్వానంగా ఉందన్నారు. కారణం ఏంటి అంటే ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు, ఆంధ్ర, తెలంగాణ అధికారులు ఈ రోడ్డును పట్టించుకోవడం లేదన్నారు. "రోడ్డు భూభాగం ఆంధ్రాలో ఉందని తెలంగాణ వాళ్ళు పట్టించుకోవడం లేదు. ఆంధ్ర వాహనాలు ఏవీ ఆ మార్గంలో తిరగడం లేదు కాబట్టి అన్నీ తెలంగాణ వాళ్ళ వాహనాలే తిరుగుతున్నాయి అని ఆంధ్ర వాళ్ళు పట్టించుకోవడం లేదు." ఇలా "రెంటికి చెడ్డ రేవడిలాగా" ఈ జాతీయ రహదారి ధ్వంసం అయిపోతుందని ఐ.వి. అన్నారు. అందువలన ఈ మూడు పంచాయతీల ప్రజలు, మండల కార్యాలయాలతో పని ఉన్న మండలంలోని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఐ.వి. అన్నారు.

అందుకే ఈరోజు ఉదయం సిపిఎం పార్టీ నాయకులు, కన్నాయిగూడెం గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల వాళ్ళు కలిసి కన్నాయిగూడెంలో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించడం జరిగిందని ఐ.వి. ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలన హెచ్చరించారు. త్వరగా రోడ్లు నిర్మించకపోతే ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాల విధులకు ఆటంకం కలిగించైనా, ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నటువంటి ఈ ప్రభుత్వాలను నిలదీస్తామని, రోడ్డు నిర్మాణం అయ్యేవరకు ప్రభుత్వ విధులకు ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాల విధులకు అడ్డుపడతామని, తూతూ మంత్రంగా మరమ్మత్తులు చేసి చేతులు దులుపు కొందామని చూస్తే సహించేది లేదని, ఆ మరమ్మతులు చేసే పనులకు కూడా అడ్డుపడతామని సిపిఎం పార్టీ పోలవరం జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి. హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఎటపాక మండల కమిటీ సభ్యులు జి.హుస్సేన్, జె.సంపత్, శేషయ్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కన్నాయిగూడెం గ్రామ ప్రజలు, వాహనదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పట్టపగలే ఇసుక అక్రమ రవాణా!

మహబూబాబాద్ : నెల్లికుదురు మండలం కొత్తపల్లి, మొదనతూర్తి,మునగలవీడు గ్రామాల నుంచి ఇసుక అక్రమ రవాణా అడ్డు అదుపు లేకుండా సాగుతుంది, అధికారులు నిఘా పెట్టకపోవడంతో అక్రమార్కులు ఆకేరు వాగు నుంచి ఇసుకను తోడేస్తూ రూ,లక్షలు గడిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పేరుతో ఒక్క లోడు అనుమ తితో నాలుగు ఐదు లోడుల ఇసుకను తరలిస్తున్నారు. నెల్లికుదురు మండల శివారు ఆకేరు వాగు అక్రమ ఇసుక రవాణాకు అడ్డాగా మారింది. పేదల సొంతింటి కల అయిన 'ఇందిరమ్మ ఇళ్ల' పేరును అడ్డుపెట్టుకుని ఇసుక మాఫియా పగటి పూట నిర్మానుష్య ప్రదేశాలలో, క్వారీ లలో డంపు చేసి రాత్రుళ్ళు పట్టణాలకు లారిల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తు దోపిడీకి పాల్పడు తున్నారు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలు కాకపోవడంతో సామాన్యులకు ఇసుక అందని ద్రాక్ష లాగా మారింది. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కాగితాలకే పరిమితం చేస్తూ, కొందరు ట్రాక్టర్ యజమాను లు సిండికేట్‌గా ఏర్పడి ప్రతిరోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో వందల ట్రిప్పులు ఇసుకను అక్రమంగా తరలిస్తు లక్షల రూపాయలకు ఇసుకను కాంట్రాక్టర్ల కు విక్రయిస్తున్నారు. ఇసుక దొంగలు రాత్రి పగలు, అనే తేడా లేకుండా ఆకేరు వాగు ఇసుకను తరలిస్తుం డటంతో ఆకేరు నది సహజ వనరులు వేగంగా క్షీణించి పోయే అవకాశం ఉంది లబ్ధిదారుల పేరు చెప్పుకుని కొందరు అక్రమా ర్కులు లక్షలు గడిస్తుంటే,అధికారులకు గ్రామస్థులు, రైతులు ఫోన్ చేసి చెప్పినా, కన్నులముందే జరుగుతున్నా, మామూళ్ళ మత్తులో ఈ దందాను పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ట్రాక్టర్ యజమానులు అనుభవం లేని మైనర్ డ్రైవర్లను పెట్టుకుని, అతి వేగంతో ట్రాక్టర్ల దూసుకెళ్తుండ టంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచు కొస్తుందోనని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

ముగిసిన శ్రావణ మాస భజన కార్యక్రమం

నెల రోజులుగా భక్తిశ్రద్ధలతో కొనసాగిన భజన కార్యక్రమం

నిర్మల్ సెప్టెంబర్ 12 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) కుబీర్ మండలం పార్డి (బి)గ్రామంలో కొలువైన శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో నెల రోజులుగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శ్రావణమాస భజన కార్యక్రమం శుక్రవారం ఘనంగా ముగిసింది. శ్రావణమాసం ప్రారంభం నుంచి ప్రతిరోజూ ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, కీర్తనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, యువత, వృద్ధులు భక్తి పాటలు ఆలపిస్తూ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నెల రోజుల పాటు భజన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రావణమాస భజన సమాప్తి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంతో ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో సందడిగా మారాయి.ఈ ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు పూజారి జంగం దత్తాత్రి, గోపు రాజేశ్వర్, శేరి భోజన్న చింతల రాజన్న, లింగంపల్లి నందు, బండి శంకర్, కుష్టపూర్ శంకర్, కొట్టె సాయినాథ్, గాంధారి సాయినాథ్, బ్యారపు రమేష్,దావుల శివ్వయ్య తదితరులు పాల్గొన్నారు

పోలీసు స్టేషన్ లో నిప్పంటించుకున్న యువకుడు

వరంగల్ : వరంగల్ మిల్స్ కాలనీ పోలీసులు స్టేషన్ లో ఘోరం జరిగింది. బాధితులు కట్ల హర్షిత్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని పోలీస్ స్టేషన్లలోకి పరుగెత్తాడు. గత కొంతకాలంగా భార్యాభర్తల గొడవ లో కొనసాగుతున్న వివాదం, పోలీసు స్టేషన్ మెట్లెక్కింది. బాధితుడిని కాపాడే ప్రయత్నంలో హర్షిత్ తో పాటు రైటర్ ప్రవీణ్, హెడ్ కాన్స్టేనిస్టేబుల్ మగ్దుమ్ లకు గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను వరంగల్ ఎం జీ ఎం కీ తరలించారు.

కొత్తపల్లిలో ఘనంగా పోలాల పండుగ వేడుకలు

పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన వేడుకలు

తాండూర్: మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎస్సీ నేతకాని వాడలో పోలాల పండుగ వేడుకలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడలో పండుగ సందడి నెలకొంది. నేతకాని కులస్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.పోలాల పండుగలో భాగంగా మట్టితో ఎద్దుల ప్రతిమలను తయారు చేసి వాటిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం మట్టి ఎద్దుల ప్రతిమలకు సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. పూజల అనంతరం మహిళలు, పెద్దలు, యువత, చిన్నారులు కలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.పూజించిన మట్టి ఎద్దుల ప్రతిమలను అనంతరం చెరువులో నిమజ్జనం చేయడం పోలాల పండుగలో ప్రధానమైన సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా గ్రామస్థులు సంప్రదాయాలను పాటిస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.రైతుల జీవనంలో ఎద్దుల పాత్రను గుర్తుచేసే ఈ పండుగ, పశువుల పట్ల మనిషికి ఉన్న అనుబంధం, గౌరవాన్ని చాటిచెబుతుంది. వ్యవసాయ జీవనంతో ముడిపడిన పల్లె సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను తరతరాలకు అందించే వారసత్వ వేడుకగా పోలాల పండుగ నిలుస్తోంది.పూర్వీకుల నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కొత్తపల్లి నేతకాని వాడ ప్రజలు ప్రతిఏటా పోలాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. పల్లె సంస్కృతిని కాపాడుతూ, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలనే సందేశాన్ని ఈ వేడుక చాటిచెప్పింది.

రామగుండంలో భారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలి

– అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి

గోదావరిఖని : రామగుండం నియోజకవర్గ అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతిపై రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో ఐటీ సెంటర్ ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తూ, అందుకు కృషి చేస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఐటీ సెంటర్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తున్నానని అన్నారు.రామగుండం ప్రాంతానికి ఉన్న అపారమైన వనరులను దృష్టిలో ఉంచుకుని ఇక్కడ భారీ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు.

గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో జెన్‌కోకు సంబంధించిన భూములతో పాటు రైతులకు సంబంధిం చిన భూములను కలుపుకుని సుమారు 1,800 ఎకరాల భూమిని సేకరించినప్పటికీ, అక్కడ పరిశ్రమ ఏర్పాటు కాలేదని ఆయన పేర్కొన్నారు.రామగుండం ప్రాంతంలో ఎల్లంపల్లి నీరు, విద్యుత్, ఎన్‌టీపీసీ, బొగ్గు వంటి వనరులు అందుబాటులో ఉన్నాయని, ఇలాంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంతంలో ఉండటం రామగుండం ప్రత్యేకత అని ఎమ్మెల్యే తెలిపారు. అందువల్ల రామగుండంలో పెద్ద పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

కోతుల బెడద - వెంటనే చర్యలు తీసుకోవాలి

కమాన్ పూర్ : రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని 9 మరియు 10వ వార్డులలో గత కొన్ని నెలలుగా కోతుల బెడద తీవ్రంగా ఉందని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయా వార్డులకు చెందిన మహిళలు ఈరోజు గ్రామ సర్పంచ్ శ్రీమతి రేండ్ల శారద కుమారస్వామి గారికి వినతిపత్రం అందజేశారు. ఉదయం, మధ్యాహ్నం వేళల్లో కోతులు గుంపులుగా ఇళ్లలోకి, వంట గదుల్లోకి వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. దీంతో చిన్నపిల్లలు, మహిళలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారని, పిల్లలు పాఠశాలకు వెళ్లడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెంటనే స్పందించి సంబంధిత అటవీ శాఖ అధికారులతో మాట్లాడి కోతులను పట్టించి వేరే ప్రాంతానికి తరలించాలని, తమకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. లేని పక్షంలో వార్డు ప్రజలందరితో కలిసి నిరసనకు దిగుతామని హెచ్చరించారు.

మూడు హ్యామ్ రోడ్డు పనులకు శ్రీకారం

మహబూబ్ నగర్ : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో మూడు హ్యామ్ రోడ్డు పనులకు మంత్రులు సీతక్క, జూపల్లి శంకుస్థాపన చేశారు. పెద్దకొత్తపల్లి, పాన్‌గల్, వీపనగండ్ల మండలాల్లో మొత్తం 19.35 కిలోమీటర్ల మేర రహదారులను రూ. 15.87 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. పెద్దకొత్తపల్లి మండలంలో 6.95 కిలోమీటర్లు, పాన్‌గల్‌లో 4.40 కిలోమీటర్లు, వీపనగండ్లలో 8 కిలోమీటర్ల రహదారులు నిర్మించనున్నారు. ఈ రహదారులతో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. పెద్దకొత్తపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లో రూ. 15.87 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మూడు హ్యామ్ రోడ్డు పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు. నక్కలపల్లి స్టేజ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.మూడు రహదారి పనుల ద్వారా మొత్తం 19.35 కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, మండల కేంద్రాలు, ప్రధాన రహదారులతో గ్రామాలకు అనుసంధానం పెంచడం, ప్రజల ప్రయాణ సమయాన్ని తగ్గించడం వంటి లక్ష్యాలతో ఈ పనుల

ను చేపడుతున్నారు. హ్యామ్ విధానంలో చేపట్టే ఈ రహదారి పనులు పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. పెద్దకొత్తపల్లి మండలం బండారపాకుల వద్ద పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి జెడ్పీ రోడ్డు వరకు నక్కలపల్లి, వెంకటచెర్ల మీదుగా 6.95 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. ఈ పనులకు సుమారు రూ. 5.70 కోట్లు కేటాయించారు. ఈ రహదారి ద్వారా మండలంలోని పలు గ్రామాలకు మెరుగైన రాకపోకలు అందుబాటులోకి రానున్నాయి. పాన్‌గల్ మండలంలో బండపల్లి మీదుగా పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి జమ్మాపూర్ వరకు 4.40 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి సుమారు రూ. 3.61 కోట్లు మంజూరు చేశారు. ఈ రహదారి పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రధాన రహదారులకు రాకపోకలు సులభతరం కానున్నాయి. వీపనగండ్ల మండలంలో కొర్లకుంట ఎక్స్ రోడ్డు నుంచి తూముకుంట–బొల్లారం ఎక్స్ రోడ్డు వరకు 8 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. ఈ పనులకు రూ. 6.56 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ మూడు రోడ్లకు కలిపి రూ. 15.87 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్య, వైద్యం, ఉపాధి అవసరాల కోసం ప్రజల ప్రయాణాలు సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి ప్రజలకు కీలకంగా మారనుంది. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు మంత్రులు సూచించారు.

అమెరికా నుంచి బంగారం తరలిస్తున్న నెదర్లాండ్స్

హైదరాబాద్ : రష్యా, ఉక్రెయిన్ వార్ కారణంగా యూరప్, అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ యుద్ధాల ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. అనిశ్చితి పెరుగుతున్న సమయంలో అమెరికాపై విశ్వాసం కూడా సన్నగిల్లుతోంది. నెదర్లాండ్స్ కేంద్ర బ్యాంకు (డీఎన్‌బీ) కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాలోని గణనీయమైన పరిమాణంలో బంగార నిల్వలను సురక్షిత ప్రదేశానికి మార్చింది. అమెరికా, కెనడా నుంచి సుమారు 86 టన్నుల బంగారాన్ని తీసుకొచ్చి లండన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వాల్ట్‌లో ఉంచింది. సంక్షోభ సమయంలో తక్షణ లావాదేవీలకు అనుకూలంగా ఉండేలా చేసిన వ్యూహంగా భావిస్తున్నారు.ఈ ఏడాది మార్చి నుంచి ఆగస్టు మధ్య కాలంలో తరలింపు ఆపరేషన్ జరిగింది. మొదటి దశలో సుమారు 27 టన్నులను అమెరికా, కెనడా బ్యాంకుల నుంచి నేరుగా తీసుకొచ్చి నెదర్లాండ్స్ మీదుగా లండన్‌కు చేర్చారు. మిగిలిన భాగాన్ని న్యూయార్క్‌లో విక్రయించి, లండన్‌లో తిరిగి కొనుగోలు చేసే పద్ధతిని అవలంబించారు. రవాణా సమయంలో ఎదురయ్యే ప్రమాదాలు, భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని వివిధ దశల్లో, వేర్వేరు రూపాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేశామని డచ్ కేంద్ర బ్యాంకు స్పష్టం చేసింది. ఇలా చేయడం వల్ల ఏకమొత్తంలో తరలించే రిస్క్ తగ్గిందని తెలిపింది.ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులే బంగారం తరలింపునకు ప్రధాన కారణం.. అమెరికా, కెనడా మధ్య పరస్పర సుంకాలు విధించుకుంటున్న వాణిజ్య ఉద్రిక్తతలు, ఇరాన్‌తో సంబంధించిన ఉద్రిక్తతలు, పశ్చిమాసియా అశాంతి వంటివి ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. ఇటువంటి అనిశ్చిత వాతావరణంలో బంగారం వంటి ఆస్తిని సులభంగా యాక్సెస్ చేసుకునే, వ్యాపారం చేసే ప్రదేశంలో ఉంచాలనే ఆలోచనతోనే ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.లండన్ ప్రపంచంలోనే అతిపెద్ద బంగార మార్కెట్‌గా నిలుస్తోంది. అక్కడ కొనుగోలు, విక్రయం, తాకట్టు వంటి లావాదేవీలు చాలా సులభం, వేగవంతం. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వాల్ట్‌లు అత్యంత ఉన్నత స్థాయి భద్రతా వ్యవస్థతో కూడి ఉన్నాయి. బాంబు దాడులను కూడా తట్టుకునేలా నిర్మించబడ్డాయి, అనధికార ప్రవేశం దాదాపు అసాధ్యం. ప్రపంచంలోని మొత్తం బంగార నిల్వల్లో సుమారు ఐదో వంతు ఇక్కడ ఉంది. వీటిలో 90 శాతానికి పైగా వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు, పెద్ద సంస్థలకు చెందినవి. కేవలం చిన్న భాగమే స్థానికం. అంతేకాకుండా, వాల్ట్ లోపలే ఒక దేశం నిల్వ నుంచి మరొక దేశంనిల్వకు మార్చడం ద్వారా తరలింపు పూర్తవుతుంది. భౌతిక రవాణా అవసరం లేకుండానే దేశాల మధ్య బదిలీ సాధ్యమవుతుంది. ఇది సంక్షోభ కాలంలో కీలక ప్రయోజనం. అనేక దేశాలు తమబంగార నిల్వలను ఎక్కువభద్రతా,లిక్విడిటీఉన్న ప్రాంతాలకు మార్చుకుంటున్న ధోరణిని కనిపిస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భౌగోళికరాజకీయ రిస్కులు పెరిగే కొద్దీ,బంగారంవంటి సంప్రదాయ ఆస్తులపై ఆధారపడటం పెరుగుతుంది. అయితే, ఇటువంటి తరలింపులు ఖర్చు, సమయం, సమన్వయం అవసరమైన క్లిష్టమైన ప్రక్రియలు. భవిష్యత్తులో మరిన్ని కేంద్ర బ్యాంకులు ఇలాంటి జాగ్రత్త చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

యువతే దేశ భవిష్యత్తు

హైదరాబాద్ : ప్రజాస్వామ్య దేవాలయాలైన చట్టసభలు దూషణల వేదికలుగా మారడం దురదృష్టకరమని, విద్యావంతులైన యువతరం రాజకీయాల్లోకి వచ్చినప్పుడే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. నాచారం ఆఖా యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రజాస్వామిక క్రమశిక్షణ, సభా మర్యాదలు, పరిణతి చెందిన విధివిధానాలు నేటి రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని ఆయన అభినందించారు.ప్రజాస్వామ్య దేవాలయాలైన అసెంబ్లీ, పార్లమెంట్‌లలో ప్రజా సమస్యలపై అర్థవంతమైన చర్చలు జరగాలని, అధికార–విపక్షాలు పరస్పరం దూషణలకు పరిమితం కాకుండా ప్రజల గొంతుకగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. నేడు తెలంగాణ అసెంబ్లీలో జరుగుతున్న రభస, నిరాధార ఆరోపణలు, సభా ఔచిత్యాన్ని దెబ్బతీసే వైఖరిని చూసి ప్రస్తుత ప్రజాప్రతినిధులు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాల ప్రసారాలను టీవీల్లో చూపిస్తే పిల్లలు చెడు భాషను నేర్చుకుంటారనే ఆందోళనతో తల్లిదండ్రులు టీవీలు కట్టేసే దుస్థితి నెలకొనడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై సేవాభావం, నైతిక విలువలు, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న విద్యావంతులైన యువత రాజకీయాల్లోకి నాయకులుగా రావాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం విభిన్న మతాలు, కులాలు, భాషలతో కూడిన భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతోందని, మతం లేదా కులం పేరుతో సమాజాన్ని విభజించడాన్ని అందరం తీవ్రంగా వ్యతిరేకించాలని స్పష్టం చేశారు. నేడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, సుమారు 7.8 శాతం వృద్ధి రేటుతో 'వికసిత భారత్' దిశగా దూసుకుపోతోందని గుర్తుచేశారు. దేశంలో రైల్వేలు, విమానాశ్రయాలు, విద్యా వసతులన్నీ సామాన్య ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే సాధ్యమవుతున్నాయి. పేదల కష్టార్జితంతో చదువుకుని సమాజ శ్రేయస్సును విస్మరిస్తే దేశద్రోహమేనన్న స్వామి వివేకానందుడి మాటలను విద్యార్థులు గుర్తుంచుకోవాలి.

నిమజ్జనానికి మేం వ్యతిరేకం కాదు

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలు, వ్యతిరేక ప్రచారాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. చెరువుల్లో గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా ఎప్పుడూ వ్యతిరేకం కాదని, తాము పునరుద్ధరణ పనులు చేపడుతున్న చెరువుల వద్ద నిమజ్జనాలకు ఎలాంటి ఆంక్షలు విధించలేదని ఆయన ఫుల్ క్లారిటీ ఇచ్చారు. అసత్య ప్రచారాలను ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నోటిఫై చేసిన నాలుగైదు సున్నితమైన చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు అమలులో ఉన్నాయని తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా బయో డైవర్సిటీగా గుర్తించిన అమీన్‌పూర్ చెరువు, నేచురల్ వెట్‌ల్యాండ్‌గా రక్షణ పొందిన కాప్రా చెరువులు ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు. కాప్రా చెరువులో ప్రస్తుతం నీరు లేనందున అక్కడ ఎవరూ సమస్యలు సృష్టించవద్దని కోరారు. నగరంలోనిమిగిలిన అన్ని చెరువులు, జలాశయాల్లో వినాయక నిమజ్జనాలు ఎప్పటిలాగే యథావిధిగా సాగుతాయని స్పష్టం చేశారు. ప్రధాన నీటి వనరులు, చెరువుల పర్యావరణం దెబ్బతినకుండా ఉండేందుకు, భక్తులు, ఉత్సవ కమిటీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు విస్తృతంగా 'బేబీ పాండ్స్' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.హైడ్రా సుందరీకరిస్తున్న చెరువుల వద్ద ఎటువంటి నిషేధాలు లేవని, వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, పర్యావరణ హితంగా నిర్వహించుకునేలాభాగ్యనగర ప్రజలు, ఉత్సవ సమితి ప్రతినిధులు సహకరించాలని కోరారు

ఏడేళ్ల బాలికపై 75 ఏళ్ల వృద్ధుడి లైంగిక దాడి

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఏడేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడనే ఆరోపణలతో 75 ఏళ్ల వృద్ధుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. కోటబొమ్మాళి మండలం గుంజిలోవ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. గుంజిలోవ గ్రామానికి చెందిన కవిటి రామారావు (75) మధ్యాహ్నం ఏడేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడని ఫిర్యాదు అందింది. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు కోటబొమ్మాళి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు ఆధారంగా కోటబొమ్మాళి పోలీసులు ఃఐపోలోని సంబంధిత సెక్షన్లతో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(ఎ) రెడ్ విత్ 6 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. టెక్కలి డీఎస్పీ దాసరి లక్ష్మణరావు బాలిక నివాసానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి విచారణ చేపట్టారు. క్లూస్ టీమ్ కూడా ఘటనాస్థలంలో ఆధారాలను సేకరించినట్లు పోలీసులు తెలిపారు.కేసు దర్యాప్తులో భాగంగా గురువారం సాయంత్రం కోటబొమ్మాళి మార్కెట్ యార్డు వద్ద నిందితుడు కవిటి రామారావును టెక్కలి డీఎస్పీ దాసరి లక్ష్మణరావు ఆధ్వర్యంలోని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని కోటబొమ్మాళి పోలీస్ స్టేషన్ నుంచి ప్రత్యేక జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా పోలీసులు నిందితుడిని నడిపిస్తూ కోర్టుకు తీసుకెళ్లారు.కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి ఏడు రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని పోలీసులు శ్రీకాకుళం జిల్లా జైలుకు తరలించారు. గార మండలం అంపోలు ప్రాంతంలోని జైలుకు వాహనంలో తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.చిన్నారులపై లైంగిక నేరాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు తెలిపారు. కేసులో అందుబాటులోకి వచ్చిన ఆధారాల ఆధారంగా తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు వెల్లడించారు

రామప్పను కబళిస్తున్న మైనింగ్

వరంగల్ : ములుగు జిల్లాలో ప్రతిపాదించిన ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనుల ప్రాజెక్టుపై స్థానికులు, పర్యావరణవేత్తలు, వారసత్వ పరిరక్షణ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రఖ్యాతి గాంచిన రామప్ప ఆలయంతో పాటు 3 టీఎంసీల సామర్థ్యం ఉన్న రామప్ప చెరువుపై మైనింగ్ ప్రభావం చూపే అవకాశం ఉందని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ అభ్యంతరాల నేపథ్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ప్రతిపాదిత ప్రాజెక్టు జియో ట్యాగింగ్ ప్రక్రియను వాయిదా వేశారు. శాస్త్రీయ, పర్యావరణ అధ్యయనాల అనంతరం నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు.యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన తెలంగాణలోని చారిత్రక రామప్ప ఆలయానికి సమీపంలో ప్రతిపాదిత ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనుల ప్రాజెక్టు మరోసారి చర్చనీయాంశంగా మారింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో చేపట్టాలని ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు వల్ల రామప్ప ఆలయంతో పాటు 3 టీఎంసీల సామర్థ్యం ఉన్న రామప్ప చెరువుపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామస్తులు, పర్యావరణవేత్తలు, వారసత్వ పరిరక్షణ కార్యకర్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి స్థానికులు, పాలంపేట స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎస్‌డీఏ) కమిటీ సభ్యులు, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ (కేహెచ్‌టీ) ప్రతినిధులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవ్‌రావు భోర్కడే ప్రతిపాదిత మైనిం గ్ ప్రాజెక్టు జియో ట్యాగింగ్ ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మైనింగ్ ప్రాజెక్టుపై వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న కలెక్టర్ హేమంత్.. శాస్త్రీయ, పర్యావరణపరమైన అంచనాలు పూర్తి అయిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.ఈ అంశంపై నిర్వహించిన సమావేశాల్లో జిల్లా యంత్రాంగంతో పాటు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్), కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, పీఎస్‌డీఏ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రామప్ప ఆలయం , చెరువు, పరిసర గ్రామాలపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశాన్ని సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని వారసత్వ పరిరక్షణ వర్గాలు చెబుతున్నాయి. ప్రతిపాదిత ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌ను కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ కన్వీనర్, మాజీ ప్రొఫెసర్ ఎం. పాండురంగారావు వ్యతిరేకించారు. గనుల తవ్వకాల కోసం బ్లాస్టింగ్, డ్రిల్లింగ్, భారీ యంత్రాల వినియోగం చేపడితే రామప్ప చెరువు నిర్మాణంపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రామప్ప చెరువుకు సుమారు 3 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉందని.. దాని నిర్మాణానికి ఏదైనా నష్టం జరిగితే దిగువ ప్రాంతాల్లోని గ్రామాలపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని పాండురంగారావు పేర్కొన్నారు. చెరువుకు సుమారు 5 కిలోమీటర్ల పరిధిలో మైనింగ్ కార్యకలాపాలు చేపట్టడం కూడా పలు ప్రమాదాలకు దారితీయవచ్చని.. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు 40.4 మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీసేందుకు సింగరేణి గతంలో అనుమతులు పొందినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇందుకోసం 19 ఏళ్ల మైనింగ్ లీజు కూడా పొందినట్లు సమాచారం. ప్రాజెక్టు పరిధిలోని కొంత భూమిని సంస్థ ఇప్పటికే సేకరించి.. భూయజమానులకు పరిహారం చెల్లించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే ఈ ప్రాజెక్టులో సుమారు 314 హెక్టార్ల అటవీ భూమి.. మరో 1,448 హెక్టార్ల వ్యవసాయ, ప్రభుత్వ అసైన్డ్ భూమి ఉన్నట్లు పేర్కొంటున్నారు. దీంతో మైనింగ్ వల్ల పర్యావరణంతో పాటు స్థానికుల జీవనోపాధిపై కూడా ప్రభావం ఉంటుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలు 2021 జూలైకి ముందే సమర్పించగా.. అదే ఏడాది డిసెంబర్‌లో మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభించాలనే ప్రణాళిక ఉన్నట్లు సమాచారం. కానీ.. 2021 జూలై 25వ తేదీన రామప్ప ఆలయానికి యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా లభించింది. దీంతో పాలంపేట, పరిసర గ్రామాల ప్రజలు ఆలయ పరిరక్షణ కోసం సేవ్ రామప్ప ఉద్యమాన్ని ప్రారంభించారు.

స్థానికులు, వారసత్వ పరిరక్షణ కార్యకర్తల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో సింగరేణి ఈ ప్రాజెక్టును అప్పట్లో నిలిపివేసినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రాజెక్టును తిరిగి ముందుకు తీసుకెళ్లే అంశంపై చర్చలు మొదలవడంతో పాలంపేట, పరిసర గ్రామాల ప్రజలు మరోసారి ఆందోళనకు సిద్ధమవుతున్నారు. రామప్ప ఆలయం, చెరువు, అటవీ ప్రాంతం, స్థానిక పర్యావరణ వ్యవస్థను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

వేల ఎకరాల భూములపై కన్ను

హైదరాబాద్ : తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు అన్న రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెట్టాపట్టాల్‌వేసుకుని రాష్ట్రాన్ని దోచేసుకుంటున్నారని ఆరోపించారు. కొండల్, తొండల్, అనకొండల్ అంటూ రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల కొండల్ రెడ్డి, పొంగులేటి వర్గీయులను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు పరాకాష్ఠకు చేరాయని, అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.తెలంగాణ రాకముందు రియల్ ఎస్టేట్ రంగానికి ఎలాంటి భరోసా లేదని, కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే నీరు, విద్యుత్ సమస్యలను తీర్చి భూముల విలువను ఊహించని స్థాయికి తీసుకెళ్లారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒకప్పుడు ఎకరం రూ. 5 లక్షలు ఉన్న భూమి కేసీఆర్ హయాంలో రూ. 50 లక్షలకు పెరిగిందని, దీంతో ప్రజలు భూమిపై పెట్టుబడులు పెట్టేందుకు ధైర్యంగా ముందుకు వచ్చారని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్ర

మట్టి గణపతితో పర్యావరణ పరిరక్షణకు బాట

- మట్టి గణపతులే శ్రేష్ఠం
: కౌన్సిలర్ గోలి మమత సంతోష్
- 2వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో
ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

గజ్వేల్, సెప్టెంబర్ 12 (ప్రజా కలం ప్రతినిధి)

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రకృతిని కాపాడుకుంటూ పండుగలను జరుపుకోవడమే నిజమైన భక్తి అని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్ పిలుపునిచ్చారు. శనివారం 2వ వార్డు పరిధిలో కౌన్సిలర్ గోలి మమత సంతోష్ స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ)తో తయారు చేసిన విగ్రహాల వల్ల జలవనరులు కలుషితమై పర్యావరణానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. మన పూర్వీకుల సంప్రదాయాన్ని అనుసరిస్తూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించడం వల్ల ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. మట్టి విగ్రహాల నిమజ్జనం సులభంగా జరిగి, పర్యావరణానికి హాని కలగకుండా ఉంటుందని వివరించారు. వార్డును పర్యావరణహిత వార్డుగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచాలనే ఉద్దేశంతో ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. భక్తులంతా మట్టి గణపతులనే ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు,మహిళలు, యువకులు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీగణేష్ కు సన్మానం

సికింద్రాబాద్: కంటోన్మెంట్‌లో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, మరమ్మత్తులు నిమిత్తం రూ 8.50కోట్ల నిధులు మంజూరు అయిన సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ ను కాంగ్రెస్ నేతలు, ప్రజలు కలిసి ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ వ్యాప్తంగా కమ్యూనిటీ హాళ్లకు సంబంధించి 28 పనులకు ఆమోదం లభించిందని, వీటికి 8.5కోట్ల నిధులు మంజూరు కావడం కోసం సహకరించిన నగర ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, నిధుల మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, నవ కంటోన్మెంట్ నిర్మాణమే తన లక్ష్యమని వెల్లడించారు.

మాదకరంగా మారిన నాలుగు కూడళ్ల రహదారి

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి : సిపిఎం పార్టీ డిమాండ్

రాజన్న సిరిసిల్ల : బోయిన్పల్లి మండలం దేశాయ్ పల్లి మెయిన్ రహదారి బోయిన్పల్లి నుంచి కొదురుపాకు వెళ్లే మెయిన్ రహదారి ఏదైతే ఉందో ప్రతిరోజు వేలాది వాహనాలు ఈ రహదారి వెంబడే ప్రయాణిస్తున్న సందర్భంలో ఈ రహదారి మీద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకునే విధంగా ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, కురుమ సంజీవ్, బూరుగు రమేష్, బూరుగు పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆకస్మిక తనిఖీలు

చిట్వేలి :ఓబులవారిపల్లి మండలంలోని చిన్న ఓరంపాడు, ముక్కావారి పల్లి సచివాలయాలను రైల్వే కోడూరు నియోజకవర్గం శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాల్లో ఉద్యోగుల హాజరు, సమయపాలనతో పాటు ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై ఆయన స్వయంగా ఆరా తీశారు. విధుల పట్ల నిర్లక్ష్యం లేకుండా సమయపాలన పాటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించాలని అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే ప్రజలకు స్వయంగా సహకరిస్తూ, దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించారు. సచివాలయాల సందర్శన సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఆయన పరిశీలించారు.

పోలీసు స్టేషన్ లో నిప్పంటించుకున్న యువకుడు

వరంగల్ : వరంగల్ మిల్స్ కాలనీ పోలీసులు స్టేషన్ లో ఘోరం జరిగింది. బాధితులు కట్ల హర్షిత్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని పోలీస్ స్టేషన్లలోకి పరుగెత్తాడు.

గత కొంతకాలంగా భార్యాభర్తల గొడవ లో కొనసాగుతున్న వివాదం, పోలీసు స్టేషన్ మెట్లెక్కింది. బాధితుడిని కాపాడే ప్రయత్నంలో హర్షిత్ తో పాటు రైటర్ ప్రవీణ్, హెడ్ కాన్స్టేనిస్టేబుల్ మగ్దుమ్ లకు గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను వరంగల్ ఎం జీ ఎం కీ తరలించారు.

కాలుష్యం వద్దు.. మట్టి గణపతి ముద్దు

- 13న మల్లన్న ఆలయం వద్ద పంపిణీ..
- సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం..
- ప్రజలకు ఉచితంగా మట్టి గణపతులు..
-పర్యావరణహిత వేడుకలకు పీఏఆర్ పిలుపు..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 12(ప్రజా కలం) ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్న వేళ, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కల్పిస్తూ పీఏఆర్ బృందం ఒక అభినందనీయ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రసాయనాలతో కూడిన కృత్రిమ విగ్రహాల వినియోగం వల్ల జలవనరులు, భూగర్భజలాలు తీవ్రంగా కలుషితమవుతున్న నేపథ్యంలో, పర్యావరణహిత మట్టి గణపతుల పూజకు ప్రోత్సాహం అందించే లక్ష్యంతో ఈ ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు..

ఆదివారం 13వ తేదీ రోజు మల్లన్న ఆలయం వద్ద ఘనంగా కార్యక్రమం.. ఈ ప్రత్యేక కార్యక్రమం సెప్టెంబర్ 13వ తేదీ సాయంత్రం 4 గంటలకు జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీలో గల మల్లన్న ఆలయం వద్ద అంగరంగవైభవంగా జరుగనుంది. పటాన్‌చెరు, జేపీ కాలనీ డివిజన్ల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను తీసుకెళ్లాలని పీఏఆర్ బృంద నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు..

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..పీఏఆర్ బృంద పిలుపు..

మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వల్ల నదులు, చెరువులు, భూగర్భజలాలు కాలుష్యం బారిన పడకుండా కాపాడవచ్చని, ఇది భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించే గొప్ప అవకాశమని పీఏఆర్ బృందం పేర్కొంది. ప్రతి ఒక్కరూ ఈ బాధ్యతను స్వీకరించి, పర్యావరణహిత గణేశ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని కోరింది..

తెలంగాణ యువత చొరవతో ఆధ్వర్యం..

ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని తెలంగాణ యువత మర్యాద పద్ధతుల అధ్యక్షుడు ఆదిత్యరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. యువత చొరవతో చేపడుతున్న ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ఆదరణ పొందుతోందని, రోజురోజుకూ మట్టి గణపతుల పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని మరోసారి కోరారు.

గౌతమ్ నగర్‌పై 'హస్తం' గురి

మైనంపల్లి మాస్టర్ ప్లాన్‌పై రాజకీయ వర్గాల్లో చర్చ

మల్కాజిగిరి , సెప్టెంబర్ 12(ప్రజా కలం ప్రతినిధి)మల్కాజిగిరి మున్సిపల్ సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్‌పై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. రానున్న కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం.

గౌతమ్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో వివిధ రంగాల్లో ప్రభావం ఉన్న నాయకులు, వ్యాపారవేత్తలు, సీనియర్ నేతలతో మైనంపల్లి మంతనాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా గౌతమ్ నగర్‌కు చెందిన ఠాగూర్ అరుణ్ సింగ్‌తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

'అవకాశమిస్తే గెలిచి కానుకగా ఇస్తా'

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే గౌతమ్ నగర్ డివిజన్ నుంచి పోటీ చేసి విజయం సాధించి, ఆ విజయాన్ని మైనంపల్లి హనుమంతరావుకు కానుకగా అందిస్తానని ఠాగూర్ అరుణ్ సింగ్ తన సన్నిహితుల వద్ద పేర్కొన్నట్లు సమాచారం. దీంతో గౌతమ్ నగర్ డివిజన్‌లో రాబోయే ఎన్నికలపై రాజకీయ ఆసక్తి నెలకొంది.

కాంగ్రెస్ పాలనపై ప్రశంసలు

మంగళవారం తన కార్యాలయంలో నిర్వహించిన సన్నిహితుల సమావేశంలో అరుణ్ సింగ్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. మల్కాజిగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని పలు సమస్యల పరిష్కారానికి మైనంపల్లి హనుమంతరావు విశేషంగా కృషి చేశారని అరుణ్ సింగ్ పేర్కొన్నట్లు తెలిసింది. గౌతమ్ నగర్, మిర్జాల్‌గూడ డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం.

రానున్న కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో గౌతమ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ వ్యూహం, నాయకుల చేరికలు, అభ్యర్థిత్వాలపై చర్చలు స్థానిక రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి.

బీఆర్ఎస్‌లో చేరిన శేరిపల్లి నేతలు

కేసీఆర్ పాలన స్వర్ణయుగం: వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, సెప్టెంబర్ 12 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయిని కుమార్,బీజేపీ వార్డు నంబర్ లావణ్య నర్సింలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కనుకయ్యతో పాటు పలువురు శనివారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో 24 గంటల ఉచిత విద్యుత్,రైతుబీమా, రైతుబంధు,కల్యాణలక్ష్మి, షాదీముబారక్,ఆసరా పెన్షన్లు, తాగునీరు, సాగునీరు,కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ అభివృద్ధి,సంక్షేమంలో దేశంలోనే ముందంజలో నిలిచిందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్,బీజేపీ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. అభివృద్ధి,సంక్షేమాన్ని విస్మరించి రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వేలూరు వెంకటరెడ్డి,శేరిపల్లి గ్రామ సర్పంచ్ పావని మోహన్‌రెడ్డి, జిల్లా యువజన అధ్యక్షుడు నాగరాజు, వర్గల్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ భాషకు ఉజ్వల భవిష్యత్తు ఉంది

పిడుగురాళ్ల : ఉర్దూ భాషకు ఉజ్వల భవిష్యత్తు ఉందని పిడుగురాళ్ల మండల విద్యాశాఖ అధికారి ఎండి. ఖాసిం అన్నారు. పిడుగురాళ్ల మండలంలోని బ్రాహ్మణపల్లి లో గల మండల ప్రాథమిక పాఠశాల ఉర్దూను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అసెంబ్లీలో ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కుల మతాలకు అతీతంగా అందరూ ఉర్దూ భాష నేర్చుకోవచ్చని, ఉర్దూ భాష నేర్చుకోవటం వలన ఉజ్వల భవిష్యత్తు ఉందని అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

బద్వేలు : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా బద్వేలు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు శుక్రవారం బద్వేలు టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బద్వేలు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను ఇన్చార్జి గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ,ప్రజా సమస్యలు,వ్యక్తిగత ఇబ్బందులకు సంబంధించి ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియచేయవచ్చని బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పేర్కొన్నారు.

ప్రతి రైతు ఈ-కేవైసీను త్వరగా పూర్తి చేసుకోవాలి

తుగ్గలి:పంట వేసిన ప్రతి ఒక్క రైతు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. మండల పరిధిలోని గల శభాష్ పురం గ్రామంలోని గల రైతు సేవ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి,రైతుల ఈ-కేవైసి ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఆలస్యం చేయకుండా తమ పరిధిలోని గల రైతు సేవ కేంద్రానికి వెళ్లి గాని,తమ మొబైల్ ఓటిపి ల ద్వారా గాని ఈ-కేవైసీను పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.

గంగాధర మైనారిటీ గురుకుల పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానం

చొప్పదండి : కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మల్లికార్జున్ మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ దమ్మని రాము పాల్గొని వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు.

దళితులను మోసం చేసి..ఇప్పుడు ఆత్మగౌరవాన్నే అవమానిస్తున్న బీఆర్ఎస్

దళితులపై వివక్షను సహించేది లేదు: మల్కగళ్ల కరుణాకర్, మోహన్, కర్రోళ్ల ప్రవీణ్

గజ్వేల్, సెప్టెంబర్ 12 (ప్రజా కలం ప్రతినిధి)

దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, హామీలతో వారిని మభ్యపెట్టి చివరకు దళితుల ఆత్మగౌరవాన్నే అవమానించే స్థాయికి బీఆర్ఎస్ రాజకీయాలు దిగజారాయని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్కగళ్ల కరుణాకర్, వర్గల్ మాజీ ఎంపీపీ మోహన్, కుబునూరుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రోళ్ల ప్రవీణ్ ఆరోపించారు. దళిత ముఖ్యమంత్రి పేరుతో తెలంగాణలో దళితులను రాజకీయంగా వెనుక చేసింది బీఆర్ఎస్‌నే అని వారు విమర్శించారు.

దళితబంధు,దళితులకు మూడెకరాల భూమి వంటి హామీలు ఇచ్చి వారి ఓట్లను పొందారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలును విస్మరించారని ఆరోపించారు. తాజాగా దళితులు నడిచిన ప్రదేశాన్ని పసుపునీళ్లతో శుద్ధి

చేశారన్న ఆరోపణలు రావడం దళితుల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా కించపరిచే చర్యగా వారు అభివర్ణించారు. ఇలాంటి ఘటనలు దళితుల పట్ల వివక్షను, అగ్రకుల ఆధిపత్య ధోరణిని ప్రతిబింబిస్తున్నాయని మండిపడ్డారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఘటనలపై బీఆర్ఎస్ అధిష్ఠానం సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న దళిత నాయకులు,కార్యకర్తలు ఇకనైనా ఆత్మవిమర్శ చేసుకుని దళితులను అవమానించే విధానాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి దళితులకు సముచిత ప్రాధాన్యం ఇస్తోందని వారు పేర్కొన్నారు. దళితులపై అవమానకరంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఏ చర్యనూ సహించబోమని, దళితులపై వివక్షకు పాల్పడే రాజకీయ శక్తుల తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడతామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్కగళ్ల కరుణాకర్,వర్గల్ మాజీ ఎంపీపీ మోహన్,వైస్ ప్రెసిడెంట్ పోతగల రవి,జిల్లా కార్యదర్శి సొక్కం సురేష్, కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రోళ్ల ప్రవీణ్, నాయకులు వీరేష్,గడ్డం నవీన్,అశోక్, మల్లేష్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సింధం శేషికాంత్.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 12.

తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి సర్పంచ్ సింధం శేషికాంత్ నియమితులయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు సౌదాని భూమన్న యాదవ్ శనివారం హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం శేషికాంత్ రాష్ట్ర కమిటీతో కలిసి మంత్రి సీతక్కను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రంలోని సర్పంచులను సమన్వయం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శేషికాంత్ తెలిపారు. గ్రామ పంచాయతీల బలోపేతం, సర్పంచుల హక్కులు, గ్రామీణ ప్రాంతాలకు అవసరమైన నిధులు, అధికారాల సాధన కోసం కృషి చేస్తానన్నారు. సర్పంచులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

పక్కా ప్రణాళికతో చదివితే.. విజయం తథ్యం

- పోటీ పరీక్షల్లో ఒత్తిడిని జయించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి - ఎస్పీ మహేష్ బి.గితే

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 12 (ప్రజా కలం ప్రతినిధి) : పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే సరైన మార్గదర్శకత్వంతో పాటు పక్కా ప్రణాళిక, సమయపాలన, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవు తున్న అభ్యర్థులు ఒత్తిడిని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఎస్ఐ, కానిస్టేబుల్‌తో పాటు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమ వుతున్న అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సును ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా పరీక్షల విధానం, సబ్జెక్టుల వారీగా సన్నద్ధత, సమయపాలన, ప్రిపరేషన్ ప్రణాళిక, విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ఫిజికల్ టెస్ట్, గ్రౌండ్ ఈవెంట్స్ తదితర అంశాలపై నిపుణులు అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా ఏయే సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో గుర్తించి, ఆయా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి సబ్జెక్టుకు నిర్దిష్ట వెయిటేజీ ఉంటుందని, దానికి అనుగుణంగా ప్రిపరేషన్ కొనసా గిస్తే మెరుగైన ఫలితాలు సాధించ వచ్చన్నారు. చదువుతున్న సమయంలో సందేహాలు తలెత్తితే నిపుణులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

వైఫల్యాలను పాఠాలుగా తీసుకోవాలి.. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే సమయంలో ఆందోళన, భయానికి లోనుకాకుండా ప్రశాంతంగా చదువుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రతిరోజూ పక్కా ప్రణాళిక రూపొందించుకుని దాని ప్రకారం చదువు కొనసాగించాలన్నారు. సమయపాలన, క్రమశిక్షణ, నిరంతర సాధనతో లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. చిన్నచిన్న వైఫల్యాలకు నిరుత్సాహపడకుండా వాటిని పాఠాలుగా తీసుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సదస్సును సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్ర మంలో డీఎస్పీలు నాగేంద్ర చారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్ఐలు, స్కిల్ గురు డా. విజయ రఘు రామరాజు (ఎంబీఏ హెచ్ఆర్, పీహెచ్‌డీ), ఆల్ ఇండియా పోలీస్ ట్రైనర్, సీడీటీ లైఫ్ కోచ్, పర్సనాలిటీ డెవలప్ మెంట్ ట్రైనర్ మహేష్ కుమార్ (ఎంఏ ఇంగ్లిష్), వెర్బల్ ట్రైనర్ నవీన్ సుందర్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ ట్రైనర్ అమరేష్, పోలీస్ సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

సొంత నిధులతో నందారం సేవా బాట

-సొంత నిధులతో.. రూ.25 లక్షలతో 300 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 12 (ప్రజా కలం) ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కారానికి సొంత నిధులు వెచ్చించడం అభినందనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ రాఘవేంద్ర కాలనీలో

ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లే 300 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ రూ.25 లక్షలు కేటాయించారు. ఈ పనులకు గూడెం మహిపాల్ రెడ్డి, నందారం నరసింహ గౌడ్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా అవసరాల కోసం రూ.25 లక్షలు సొంతంగా ఖర్చు చేయడం గొప్ప సేవా దృక్పథమన్నారు. నందారం నరసింహ గౌడ్ ప్రజా సంక్షేమం, ప్రాంత అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్నారని ప్రశంసించారు. కాలనీ అధ్యక్షుడు మల్లేష్, కాలనీవాసులు మాట్లాడుతూ, ఆలయ రోడ్డు అధ్వానంగా ఉండటంతో ఎదురవుతున్న ఇబ్బందులను నందారం నరసింహ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చారని తెలిపారు. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ కమిటీ ప్రతినిధులు, మహిళలు, యువకులు, కాలనీవాసులు పాల్గొన్నారు..

రూ.4.06 కోట్లతో అభివృద్ధి జోరు..

- పటాన్‌చెరు, జేపీ కాలనీ, ముత్తంగిలో పనులకు శంకుస్థాపన.. కాలనీలకు రక్షిత తాగునీరు.

పటాన్‌చెరు, సెప్టెంబర్ 12 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు నియోజక వర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో అడుగు పడింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పటాన్‌చెరు, జేపీ కాలనీ, ముత్తంగి డివిజన్లలో రూ.4.06 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి వార్డును అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దడంతో పాటు రహదారులు, మురుగు కాలువలు, తాగునీరు వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకుని, సమస్యలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీ, దేవ్ ప్రైమ్ విలాస్ కాలనీలలో రక్షిత మంచినీటి సరఫరాను ప్రారంభించారు. ప్రతి కాలనీకి స్వచ్ఛమైన, రక్షిత తాగునీరు అందించేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. నియోజక వర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పటాన్‌చెరు ఉప కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సపానదేవ్, శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, కుమార్ గౌడ్, కార్యనిర్వహణ ఇంజినీర్ సురేష్, ఉప ఇంజినీర్ కృష్ణవేణి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, సందీప్, రామకృష్ణ, అంజాద్, రవి తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలి

ఏఐపీసీ. చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 12, (ప్రజా కలం)

ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీసీ) చైర్మన్, మాజీ ఎంపీ శ్రీ మధు యాష్కీ గౌడ్ ని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, రంగారెడ్డి జిల్లాలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ ద్వారా యువతను, విద్యావంతులను పార్టీ వైపు ఆకర్షించే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రొఫెషనల్స్ పాత్ర కీలకమని ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటామని చల్లా నరసింహారెడ్డి గారు తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతకింది నవీన్ గౌడ్, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిగళ్ళ అజయ్, తుక్కుగూడ డివిజన్ ఐ ఎన్ టి సి యు ప్రధాన కార్యదర్శి కోదాసు అభిషేక్, పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గంతో కేసుల పరిష్కారం

సమయం, ఖర్చు ఆదా.. ఇరుపక్షాలకు న్యాయం: జడ్జి స్వాతి గౌడ్

గజ్వేల్, సెప్టెంబర్ 12 (ప్రజా కలం ప్రతినిధి)

రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాలకు న్యాయం జరుగుతుందని మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి గౌడ్ అన్నారు. గజ్వేల్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి మన్వీర్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ రాజీ ద్వారా వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు న్యాయం లభించడంతో పాటు సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం నెలకొంటాయని తెలిపారు. లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులకు సంబంధించి మొత్తం 2,020 కేసులు పరిష్కారమయ్యాయని న్యాయమూర్తులు తెలిపారు. కక్షిదారులు తమ వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ మాధవీలత, గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. కిరణ్ సాగర్‌రావు,ఉపాధ్యక్షుడు నరేష్‌చారి,గజ్వేల్ సీఐ రవి కుమార్, తొగుట సీఐ లతీఫ్‌తో పాటు జగదేవ్‌పూర్,గజ్వేల్,దౌల్తాబాద్, రాయపోల్,గౌరారం,ములుగు,బేగంపేట్ పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు,కోర్టు సిబ్బంది, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం

తుక్కుగూడ మక్తా కంచ తండాలో కార్యక్రమాన్ని ప్రారంభించిన తుక్కుగూడ మాజీ కౌన్సిలర్ రవి నాయక్

మహేశ్వరం, సెప్టెంబర్ 12,(ప్రజా కలం)

తుక్కుగూడలో ప్రజా సమస్యలను తెలంగాణ ప్రభుత్వం గాలికి వదిలేసిందని తుక్కుగూడ మాజీ కౌన్సిలర్ రవి నాయక్ అన్నారు. శంషాబాద్ శంషాబాద్ సర్కిల్ 66వ డివిజన్ పరిధిలోని తుక్కుగూడ మక్తా కంచ తండాలో మాజీ కౌన్సిలర్ రవి నాయక్ బస్తీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. యూత్ తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మీరు కౌన్సిలర్ గా ఉన్న సమయంలో ప్రతి 2 రోజులకు ఒకసారి తడి చెత్త, పొడి చెత్త తీసేందుకు ఆటోలు వచ్చేవి. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుని వారానికి ఒకసారి దోమల మందు పొగ కొట్టించేవారు. తాగునీటి సమస్యలు రాకుండా చూసుకునేవారు. బస్తీ చుట్టూ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి చేసి పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించేవారు. కానీ ఇప్పుడు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మాజీ కౌన్సిలర్ రవి నాయక్ మాట్లాడుతూ.. మీ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి, శంషాబాద్ సర్కిల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మహేశ్వరం అసెంబ్లీ పరిధిలో జరిగిన ఘటన గురించి మాట్లాడుతూ అధికారులకు చెప్పి ప్రజల సమస్యలను తెలుసుకునే పనిని గాలికి వదిలేసిన కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలకు, ప్రతిపక్ష నాయకులకు, మహిళా ఎమ్మెల్యేలకు కనీస గౌరవం ఇవ్వకుండా అవమానిస్తూ సాడిస్ట్ ఆనందం పొందడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

బాచుపల్లి గ్రామంలో ఘనంగా బొడ్రాయి పండుగ ప్రత్యేక పూజలు

మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్

మహేశ్వరం సెప్టెంబర్ 12 (ప్రజా కలం)

కందుకూరు మండలం బాచుపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగ నిర్వహించి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ ప్రభాకర్ పంతులు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సీతల మాత నాభి శిల బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేసి, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కుమ్మరి నరేష్, జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, వార్డు మెంబర్ మానస శ్రీనివాస్, ఎర్ర ప్రభు, ప్రేమిల, గ్రామ పెద్దలు కీర్తి కుమార్ రెడ్డి, కత్తుల వెంకటేష్, కుమ్మరి నర్సింహా, శేఖర్ గుప్తా, తామస్ రెడ్డి, కుమ్మరి పెద్దరాజు, నవీన్, కుమ్మరి జంగయ్య, శ్యామల జంగమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై పూజల్లో పాల్గొన్నారు.

దళితుల ఆత్మగౌరవ పరిరక్షణ కోసం నిరసన

ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 12, (ప్రజా కలం)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యవహరించిన తీరును నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి బోయపల్లి గోవర్ధన్ రెడ్డి నాదర్గుల్ డివిజన్ -57అధ్యక్షులు దిండు శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొన్నారు. దళితుల గౌరవం, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా ఏర్పుల శ్రీనివాస్ నియామకం

భూదాన్ పోచంపల్లి సెప్టెంబర్ 12 (ప్రజా కలం)



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల శ్రీనివాస్ ని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అందేలా జిల్లాలో తమ వంతు బాధ్యతగా తీసుకొని పనిచేస్తానని ఆయన అన్నారు. పోచంపల్లి మండల నుండి ఎన్నికైనందుకు మండల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నడుచుకుంటానని. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదలకు గొప్ప వరమని కాంగ్రెస్ పార్టీ పేదల పెన్నిధి, అని ఆయన కొనియాడారు. తమకు సహకరించిన నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, మున్సిపల్ పట్టణ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు,పోచంపల్లి, జూలూరు సింగిల్ విండో చైర్మన్ లు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కాసుల అంజయ్య, మున్సిపల్ 2 వార్డు కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి, నాయకులు సామ మదుసూదన్ రెడ్డి, సామ మోహను రెడ్డి, మర్రి నరసింహ రెడ్డి, నల్లా నగేష్ లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

గణేష్ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

-రామన్నపేట సిఐ రవి

వలిగొండ సెప్టెంబర్ 12 ప్రజాకలం:

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో,భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, రామన్నపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి సూచించారు.గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు,విద్యు త్ శాఖల సూచనలు,నిబంధనలు తప్పని సరిగా

పాటించాలని తెలిపారు.శనివారం వలిగొండ పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో గణేష్ మండ పాల నిర్వాహకులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులతో పట్టణ పోలీసులు సమావేశం నిర్వహించారు.గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పాటించాల్సిన నియమ నిబంధనలపై పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి అవగాహన కల్పించారు.విగ్రహాల ప్రతిష్ఠాపన సమయంలో ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పూజా కార్యక్రమాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని,సౌండ్ సిస్టమ్,వినియోగంలో నిబం ధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.నిర్ణీత సమయం తర్వాత శబ్ద కాలుష్యానికి కారణమయ్యే విధంగా సౌండ్ సిస్టమ్ వినియోగించరాదని,స్పష్టం చేశారు.నిమజ్జనం సమయం లో నిర్వాహకులు,భక్తులు అప్రమత్తంగా ఉండాలని,పోలీసు శాఖ సూచనలు,భద్రతా నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించా లని కోరారు.

అవార్డులు భాధ్యతను పెంచుతాయి

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత నీలం గణేష్

మేడిపల్లి సెప్టెంబర్ 12(ప్రజాకలం న్యూస్)

బోడుప్పల్ ప్రాంత నివాసి,న్యూటన్ గ్రామర్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు నీలం గణేష్ ఉపాధ్యాయ రత్న అవార్డు – 2026 ఎంపికయ్యారు. తెలంగాణ ప్రభుత్వం భాష సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా సుందరయ్య కళా నిలయంలో చేపట్టిన జగతి ఆర్ట్స్ ఐదవ వార్షికోత్సవంలో ప్రతిభావంతులైన వారి సేవలు గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులుగా గత కొన్ని సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న నీలం గణేష్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని, వీలైనంత వరకు తెలుగు భాష గొప్పతనాన్ని చాటించటమే తన విధి అని తెలిపారు.అవార్డు అందించిన పెద్దలకు, అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

సెల్ టవర్ ఏర్పాటుపై జర్నలిస్టుకాలనీవాసుల ఆందోళన

టవర్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉసంహరించుకోవాలి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలో నివాస గృహాల నడుమ సెల్ టవర్ ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కాలనీవాసులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. సెల్ టవర్ నిర్మాణం జరుపుతున్న భవన యజమానురాలు మణిని తప్పుదోవ పట్టించి సెల్ టవర్ నిర్మాణానికి ఆమెతో అగ్రిమెంట్ రాయించుకున్నారని, ఈ విషయం గ్రహించిన ఆమె సెల్ టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న విషయాన్ని టవర్ నిర్మాణ ప్రతినిధులకు స్పష్టం చేశారు. వెంటనే పనులు నిలిపివేయాలని, ఇప్పటి వరకు చేపట్టిన నిర్మాణాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. కాలనీవాసుల ఆరోగ్యం రీత్యా గృహాల మధ్య సెల్ టవర్ నిర్మాణ ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు. యజమానురాలే స్వయంగా టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తుండగా ఏవిధంగా నిర్మాణం చేపడతారని ఈ సందర్భంగా టీయూడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతిసాగర్ ప్రశ్నించారు. కాలనీవాసుల ఆమోదయోగ్యం కాని ఈనిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ తో పాటు కాలనీ ప్రతినిధులు సెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాల్సిందిగా నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబేర్ అలీ, బాచుపల్లి పోలీసెస్టేషన్ సిఐ దాలినాయుడులకు వినతిపత్రం అందజేశారు. సెల్ టవర్ గురించి తనకు అవగాహన లేక ఒప్పుకోవడం జరిగిందని, ఇప్పుడు దీనిని వ్యతిరేకిస్తున్నట్లు భవన యజమానురాలు మణి స్వయంగా రాసిన లేఖను వారికి అందజేశారు. ఈకార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు జీతయ్య, గోవిందరావు, భవ్య సత్యనారాయణ, దేవేందర్ గుప్తా, రాముయాదవ్, కృష్ణారావు, మల్లికార్జున్, వెంకట్రావు, రమేష్, హబీబ్, హరి, లక్ష్మణ్, గణేష్, కాలనీ వాసులు, హాజరయ్యారు.

ఏఐఎస్ఎఫ్ చలో హన్మకొండ

సెప్టెంబర్ 28,29, 30 తేదీల్లో 90వ వార్షికోత్సవాలు

జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన ఏఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

మేడిపల్లి సెప్టెంబర్ 12(ప్రజాకలం న్యూస్)

ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 28,29, 30 తేదీల్లో హన్మకొండలో జరగబోయే వార్షికోత్సవాల గోడపత్రికను ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో ఆవరణలో రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యోద్యమం,తెలంగాణ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఏకైక జాతీయ విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య అని అన్నారు. హన్మకొండ జిల్లా వేదికగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని పుట్ట లక్ష్మణ్ తెలియజేసారు. చదువు పోరాటం: "చదువు! పోరాడు!అనే నినాదంతో విద్యార్థి లోకం పక్షాన నిలబడి పోరాడుతున్న 90 ఏళ్ల ఘనమైన చరిత్రను పూర్తి చేసుకుంటోంది. ఈ వార్షికోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, , మేధావులు,పూర్వ ఏఐఎస్ఎఫ్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారు. పేదవాడు చదువుకోవాలంటే లక్షల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి వచ్చింది. పాలకుల విధానాల వలన దేశవ్యాప్తంగ ఉన్న బడుగు,బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయకుండా, మోసపూరిత మాటలతో.. తమ పబ్బం గడుపుకొంటున్నాయి.విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ విద్యకు సరైన నిధులు కేటాయించకుండా, వసతులు కల్పించకుండా పేద, మద్య తరగతి విద్యార్థుల పట్ల వారి భవిష్యత్తు పట్ల తమ వంతు సహకారాన్ని, ప్రోత్సహాన్ని అందించకుండా సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నాయి.కేంద్రంలో మోడి ప్రభుత్వం 10o2o3 కి బదులుగా 5o3o3o4 నూతన జాతీయ విద్యా విధానం తీసుకవచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తున్నారు. విద్యార్థులకు స్ఫూర్తి అయిన పూలే,భగత్ సింగ్, అంబేద్కర్, పెరియార్, నారయణ గురు వంటి వారి జీవిత చరిత్రలను, డార్వీన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలనుంచి తొలగించి బ్రిటీష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రలను చేర్చి, దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారు. బాల్యం నుంచే విద్యార్థుల మెదుడుల్లోకి మతతత్వ భావజాలాన్నీ నింపుతున్నారు. విద్యార్థుల మధ్య మత విభజన చేయడానికి హిజాబ్ వంటి అంశాలతో రెచ్చగొడుతున్నారు. జోతిష్యం, వాస్తు కోర్సుల పేర్లతో విద్యార్థులలో మూఢ నమ్మకాలను పెంచి పోషిస్తున్నారు. విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పేరుతో పేద విదార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారు. మెడికల్ ఎంట్రన్స్ (నీట్) ను ప్రాంతీయ భాషలలో నిర్వహించక పోవడం వలన దక్షణాదిన ప్రతిభవున్న విద్యార్థులు సైతం నీట్ లో అర్హత సాధించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పరీక్ష పేపర్లు లీకుల వల్ల లక్షలాది మంది విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ వార్షికోత్సవాల్లో విద్యారంగంలో ఎదురవుతున్న సవాళ్లు, విద్యార్థుల సమస్యలు ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, జిల్లా నాయకులు దుర్గాప్రసాద్ , శ్రీకాంత్ , గణేష్ , కృపాకర్ ,వెంకట్ , రాము తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు ముమ్మరం

- చెరువులో వ్యర్థాల తొలగింపు పనులను పరిశీలించిన చైర్మన్ పుల్కం రాజు.

వేములవాడ సెప్టెంబర్ 12 (ప్రజా కలం ప్రతినిధి) : వినాయక చవితి నిమజ్జన కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. నిమజ్జన సమయంలో విగ్రహాలు చెరువులో పూర్తిగా నిమజ్జనం అయ్యేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.చెరువులో గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను క్రేన్ సహాయంతో తొలగిస్తున్న పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పరిశీలించారు. నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చెరువును శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు.

భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

లెనిన్ నగర్‌లో రూ.54 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)రోడామేస్త్రి నగర్ డివిజన్ పరిధి లెనిన్ నగర్‌లో రూ. 54 లక్షలతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ప్రజల మౌళిక అవసరాలను పట్టించుకోకపోవడం సరైన మౌలిక వసతులు కల్పించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల మౌళిక అవసరాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు రూ.50కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తున్నాయన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయడంలో సహకరించిన జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకి కూన శ్రీశైలం గౌడ్ ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, రషీద్ బెగ్, డివిజన్ అధ్యక్షులు మధుసూదన్, రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి, రామ్ నర్సయ్య, సలీం, సాయిలు, రజాక్, నాగరాజ, రవిచారి, ఆది నారాయణ, ఉప్పల రవి, వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆడంబరాలకు దూరంగా.. ఆధ్యాత్మికతకు చేరువగా వినాయక చవితి

- సాంప్రదాయ పద్ధతిలోనే గణనాథుని పూజించాలి

-పురోహితులు నందగిరి శ్యాంప్రసాద్ శర్మ

గజ్వేల్, సెప్టెంబర్ 12: (ప్రజా కలం ప్రతినిధి)

వినాయక చవితి వేడుకలను మన పూర్వీకులు అందించిన సాంప్రదాయ పద్ధతిలోనే నిర్వహించుకోవాలని ప్రముఖ గజ్వేల్ పురోహితులు నందగిరి శ్యాంప్రసాద్ శర్మ సూచించారు. శనివారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఆధ్యాత్మిక భావనతో, పూర్తి భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు.నవరాత్రుల సందర్భంగా ఎలాంటి ఆడంబరాలకు తావివ్వకుండా భజనలు, కీర్తనలు,భక్తి పాటలతో ప్రశాంత వాతావరణంలో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పూర్వీకులు పాటించిన ఆచారాలు, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ గణనాథుని ఆరాధించాలని అన్నారు.నవరాత్రుల ముగింపులో నిర్వహించే వినాయక నిమజ్జన వేడుకలను సైతం పవిత్రమైన వాతావరణం లో,సాంప్రదాయ పద్ధతులకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి ఆడంబరాలు,అనవసర హంగామాలకు తావులేకుండా భక్తి, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.వినాయక చవితి పర్వదినాలు ప్రజల్లో భక్తిభావం, ఐక్యతను పెంపొందించేలా ఉండాలని, భక్తులంతా ఆధ్యాత్మిక చింతనతో గణనాథుని సేవలో తరించాలని శ్యాంప్రసాద్ శర్మ ఆకాంక్షించారు.

మట్టి గణపతితో.. పర్యావరణ పరిరక్షణ

- పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులే మేలు..

చైర్మన్ పుల్కం రాజు.

వేములవాడ, సెప్టెంబర్ 12 (ప్రజా కలం ప్రతినిధి) : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కోరారు. వినాయక చవితిని పురస్కరించుకుని వేములవాడ మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ లోకేష్, కౌన్సిలర్లతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మున్సిపల్ పాలకవర్గం, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తరపున వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి వనరులు కలుషితమై పర్యావరణానికి నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. కాలుష్య రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులకే ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చారు.

తొలిసారిగా మట్టి గణపతి ప్రతిష్ఠ

మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తర్వాత ఈ ఏడాది తొలిసారిగా మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించనున్నట్లు పుల్కం రాజు తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, కౌన్సిలర్లు తూమ్ మధు, కొండ రాజశేఖర్, తోట రాజు,ఎల శ్రీనివాస్,కొక్కుల బాలకృష్ణ, మైలారం శ్రీనివాస్, , కో–ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్,ఫీర్ మహమ్మద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ ను ఫామ్‌హౌస్‌కే పరిమితం చేయాలి

- దళితుల స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు దారుణం - అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

- బీఆర్ఎస్ నేతల భూ దందాలు బయటకు తీసేందుకే 22ఏ

- బిఆర్ఎస్ సర్పంచులు తీర్మానం ఇవ్వకున్నా ఫ్యూచర్ సిటీలో గ్రామాలను కలుపుతాం

- మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

- ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మ దహనం

- తుక్కుగూడ అవుటర్ రింగ్ రోడ్డు వద్ద భారీ నిరసన చేపట్టిన కాంగ్రెస్

- జడ్పీ చైర్మన్ అనిత రెడ్డి ఏనుగు జంగారెడ్డి దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 12, (ప్రజా కలం)

కేసీఆర్ ను ఫామ్‌హౌస్‌కే పరిమితం చేయాలని దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని, సమాజంలో అంటరానితనాన్ని పెంపొందించే చర్యలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంకా వందేళ్లు జీవించాలని, అయితే ప్రతిపక్షంలోనే ఉండాలని, ఫామ్‌హౌస్‌కే పరిమితం కావాలని వ్యాఖ్యానించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళితులపై బీఆర్ఎస్ నేతల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా ఎస్సి సెల్ ఛైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

దళితులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

దళితులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాలతోనే దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. దళితులపై వివక్షను కాంగ్రెస్ పార్టీ అన్ని చోట్లా వ్యతిరేకిస్తోందన్నారు. దేశంలో ఒకవైపు రాకెట్లు చంద్రమండలంపైకి వెళ్తుంటే.. మరోవైపు కులాలు, మతాల పేరుతో వివక్ష చూపడం దురదృష్టకరమన్నారు. ఇతర దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే ఇలాంటి ఆలోచనలు సమాజానికి మంచిది కాదన్నారు. దళితులు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తే పసుపు నీళ్లతో శుద్ధి చేయడం దారుణమన్నారు. అంటరానితనాన్ని పెంపొందించే చర్యలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, అన్ని కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలు, జాతులకు సమాన హక్కులు

కల్పించడమే తమ విధానమన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే హక్కు ఎవరికీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన సమయంలో స్పీకర్‌గా ఉన్న మీరాకుమార్ దళిత మహిళ అని గుర్తు చేశారు. అలాంటి దళిత స్పీకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదం పొందిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. కేసీఆర్ తెలంగాణకు సీఎం ఎలా అయ్యారని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మనువాదానికి శ్రీకారం చుట్టాయని, రెండు పార్టీలూ దొందూ దొందేనని విమర్శించారు.

భూ దందాలు బయటకు తీసేందుకే 22ఏ

మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) మాట్లాడుతూ.. దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫ్యూచర్ సిటీ విషయంలో ధైర్యంగా ముందుకు సాగాలని కోరారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతో మహేశ్వరం ప్రజలకు మేలు జరుగుతుందని, అయితే స్థానిక ఎమ్మెల్యే సబితారెడ్డికి భయం పట్టుకుందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కవని జోస్యం చెప్పారు. దళితులు కేసీఆర్ ఫామ్‌హౌస్ ముందు ఆందోళన చేస్తే పసుపు నీళ్లు చల్లడం ఎంతటి దారుణమో ప్రజలు గమనిస్తున్నారన్నారు. గతంలో ఫార్మా సిటీ వద్దన్నవారు ఇప్పుడు ఎందుకు కావాలంటున్నారని ప్రశ్నించారు. కొత్త డ్రామాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. మహేశ్వరం ప్రాంతంలో ఎవరైనా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నేతలు, యువకులు ఎఫ్‌సీడీఏకు దరఖాస్తు చేసుకుని పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే స్వాగతిస్తామన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు వంటి నేతలు వ్యాపారాలు చేసుకుంటే తమకు అభ్యంతరం లేదన్నారు. మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపేందుకు తీర్మానాలు ఇవ్వాలని సర్పంచ్‌లను కోరితే ఎమ్మెల్యే సబితారెడ్డి సంతకాలు పెట్టకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గతంలో హైటెక్ సిటీ ఏర్పాటును కూడా వ్యతిరేకించారని, ప్రస్తుతం హైటెక్ సిటీ ఎంతవరకు విస్తరించిందో ప్రజలు చూస్తున్నారన్నారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతో అనేక పరిశ్రమలు వస్తాయని, స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేఎల్ఆర్ తెలిపారు. బీఆర్ఎస్ నేతల భూ కుంభకోణాలను బయటకు తీసేందుకే 22ఏ నిబంధనలు తీసుకొచ్చామని కేఎల్ఆర్ ఆరోపించారు. పట్టా భూములు, అసైన్డ్ భూములు, దేవాలయ భూములు, వక్ఫ్ బోర్డు భూముల విషయంలో అక్రమాలు జరిగాయని, వాటిని వెలికితీస్తామన్నారు. ఈ భూ వ్యవహారాలు బయటపడతాయనే భయంతో కేటీఆర్ కొత్త డ్రామాలకు తెరలేపారని విమర్శించారు.

కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి, సంక్షేమం

డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని, కాంగ్రెస్ ఆలోచనా విధానాలతో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. సబితా ఇంద్రారెడ్డికి రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో సబితారెడ్డికి డిపాజిట్ కూడా రాదని అన్నారు. కార్యక్రమం అంతరం ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ తీగల అనితారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, బొక్క జంగారెడ్డి, సమతా ప్రకాష్, మల్లేష్ యాదవ్, ధనరాజ్ గౌడ్, అల్లే కుమార్, సత్యనారాయణ, రాఘవేందర్ రెడ్డి, సుభాన్ యాదవ్, రెడ్డి గళ్ళ అజయ్, వివిధ సర్పంచులు, పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన జైత్రయాత్రకు విశేష స్పందన

వేలాది బైక్‌లతో బాలాపూర్ నుంచి చార్మినార్ వరకు భారీ ర్యాలీ

చార్మినార్ గడ్డపై కాషాయ గర్జన

ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి

అందెల శ్రీరాములు గారి నేతృత్వంలో మహేశ్వరం బీజేపీ దళం

మహేశ్వరం సెప్టెంబర్ 12,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన జైత్రయాత్రను ఘనంగా నిర్వహించారు. బాలాపూర్ శివాజీ చౌక్ నుంచి చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి ఆలయం వరకు వేలాది మంది బైక్‌లతో భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. త్రివర్ణ పతాకాలను చేతబూని, దేశభక్తి నినాదాలతో ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు దేశ ఐక్యత, జాతీయ సమైక్యత, సంఘటిత శక్తిని చాటి చెప్పారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను నేటి యువతకు, భావితరాలకు తెలియజేయాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ జైత్రయాత్రను నిర్వహించినట్లు అందెల శ్రీరాములు పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవ విశిష్టతను ప్రతి ఒక్కరికీ తెలియజేయడంతో పాటు, హైదరాబాద్ భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని భావితరాలకు గుర్తుచేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఇంటెల్లెక్టువల్ సెల్ కన్వీనర్ గంగాపురం వెంకటరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్, రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, కొలను శంకర్ రెడ్డి, చెరుకుపల్లి వెంకటరెడ్డి హాజరయ్యారు. అలాగే బీజేపీ నాయకులు, బీజేవైఎం నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సీ సెల్ నాయకులకు ఘన సన్మానం

మౌలాలి, సెప్టెంబర్ 12 (ప్రజా కలం లం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీకి నూతనంగా పదవులు పొందిన ఎస్సీ సెల్ నాయకులను 186 మౌలాలి డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రీన్‌హిల్స్ కాలనీలో ఘనంగా సన్మానించారు. డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా మంద భాస్కర్ మాదిగ, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్‌గా ప్రేమ్, మల్కాజిగిరి బి-బ్లాక్ సర్కిల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ధరణి, 186 మౌలాలి డివిజన్ ఎస్సీ సెల్

అధ్యక్షుడిగా చరణ్ పదవులు పొందిన సందర్భంగా వారిని అభినందించారు. గ్రీన్‌హిల్స్ కాలనీ అధ్యక్షుడు దశరథ్‌రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన నాయకులు మాట్లాడుతూ తమకు పదవులు కల్పించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం మరింత అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో 186 మౌలాలి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రటరీ వకీల్ సలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హమీద్ భాయ్, చందు, అరుణ్ తదితరులతో పాటు కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భక్తులకు మట్టి గణనాథుల విగ్రహాల పంపిణీ

మల్కాజిగిరి, సెప్టెంబర్ 12(ప్రజా కలం ప్రతినిధి): విష్ణుపురి కాలనీలోని శ్రీ లలిత పరమేశ్వరీ దేవాలయ ప్రాంగణంలో హ్యూమన్ రైట్స్ అండ్ పీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మట్టి గణనాథుల విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ చైర్మన్ వరలక్ష్మి గైక్వాడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి మీడియా కన్వీనర్ గుండా నిరంజన్, 183వ డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై భక్తులకు మట్టి గణనాథుల విగ్రహాలను వంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మట్టి గణపతి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రతినిధులతో పాటు దేవాలయ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులే మేలు

మల్కాజిగిరి, సెప్టెంబరు 12 (ప్రజాకలం ప్రతినిధి): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాంనగర్ చౌరస్తాలో రేషం మల్లేష్ ఆధ్వర్యంలో శనివారం మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీహెచ్ఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొని భక్తులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు చెరువులు, నీటి వనరుల కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. "మట్టి వినాయకుని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిరిగిరి శ్యామ్, ఆర్ సత్యనారాయణ, శివకుమార్ యాదవ్, వెంకటేష్, విక్కీ నేత, సంపత్, తిరుమల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ప్రకటన

నిర్మల్, ముధోల్ ఎం.జె.పీ. విద్యాసంస్థల్లో తాత్కాలిక ఉద్యోగాలు

నిర్మల్ జిల్లాలోని నిర్మల్, ముధోల్ ఎం.జె.పీ. విద్యాసంస్థల్లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టులను భర్తీ చేయడానికి అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరబడుతున్నాయి.

ఖాళీలు:

శానిటరీ పోస్టులు -- 3

స్కావెంజర్ - 1

సెక్యూరిటీ గార్డ్ -- 1

దరఖాస్తుల స్వీకరణ:

14-09-2026 నుంచి 16-09-2026 వరకు

సాయంత్రం 5.00 గంటలలోపు

ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలతో నరేష్ గారిని,

ఇంటి నెం. 3-131/A, టీజీ పల్లి, జన్నారం మండలం, మంచిర్యాల జిల్లాలో

సంప్రదించగలరు.

మరిన్ని వివరాలకు: 9963802861

గమనిక: ఈ ఉద్యోగ ప్రకటనలో మార్పులు చేయడం, సవరించడం లేదా పూర్తిగా రద్దు చేయడం వంటి పూర్తి అధికారాలు ప్రెసిడెంట్, అభిగ్న మ్యాన్‌పవర్ ఏజెన్సీ వారికి ఉంటాయి.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com